ప్రజాశక్తి

గురువారం 29 ఆగస్టు 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

సాగర్ నుండి విడుదలవుతున్న నీరు

నిండుకుండల్లా సాగర్, పులిచింతల

కృష్ణా జలాశయాలకు మళ్లీ పెరిగిన ప్రవాహం - చురుగ్గా కొనసాగుతున్న ఖరీఫ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కృష్ణా పరివాహక ప్రాంతంలో జలాశయాలన్నీ కళకళలాడుతున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం పెరగడంతో సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజికి వరద పోటు తీవ్రమైంది. కర్నాటక, తెలంగాణ నుంచి వరద ప్రవాహం శ్రీశైలంకు పెరగడంతో అక్కడి నుంచి సాగర్, పులిచింతలకు విడుదల చేస్తున్నారు. బుధవారం రాత్రి 10 గంటలకు అందిన సమాచారం ప్రకారం ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీశైలం నుంచి 2.13 లక్షల క్యూసెక్కులు నీరు వస్తుండగా 2.15 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు వస్తోంది. సాగర్ జలాశయానికి 1.43 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా సాగర్ 18 గేట్లు ఎత్తి 1.94 లక్షల క్యూసెక్కులనీరు దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం నుండి బుధవారం ఉదయం నుండి 2 గేట్ల ద్వారా కొనసాగిన నీటి విడుదల మధ్యాహ్నం నాటికి వరద ప్రవాహం పెరగటంతో 18 గేట్లను ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 590 అడుగులవద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 312.0450 టీఎంసీల నిల్వ ఉంది. జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,948 క్యూసెక్కులను, కుడి కాల్వ ద్వారా 9330 క్యూసెక్కులను, ఎడమ కాల్వద్వారా 8280 క్యూసెక్కులను, ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కులను, లో లెవల్ కెనాల్ ద్వారా 600 క్యూసెక్కులను, మొత్తం 1,94,758 క్యూసెక్కులను నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పులిచింతలకు ఎగువ నుంచి 1.12 లక్షల క్యూసెక్కులు వస్తుండగా దిగువకు 2.03 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. పులిచింతలలో గరిష్ట నీటి నిల్వ 45.77 టిఎంసీలు కాగా ప్రస్తుతం 44.94 టిఎంసీల నీరు నిల్వఉంది. పులిచింతల నుంచి వస్తున్న నీటిని ప్రకాశం బ్యారేజికి మళ్లిస్తున్నారు. ప్రకాశం బ్యారేజి రెండు లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజి దిగువన, ఎగువన కృష్ణాతీర ప్రాంతంలోని గ్రామాల్లో పొలాల్లోకి నీరు చేరి తొలకరి పంటలు ముంపునకు గురవుతున్నాయి.

మరోవైపు డెల్టా ప్రాంతంలో ఇప్పటికే తొలిసారిగా వెదపద్ధతితో వరి సాగు చేసిన పొలాల్లో అధిక వర్షాలకు ముంపు బారిన పడటంతో కొంత మంది రైతులు పైరును దున్నేసి తిరిగి వరినాట్లు వేయడానికి సన్నద్ధం అవుతున్నారు. వర్షాలు ఆశాజనకంగా ఉండటం, కాల్వలకు కూడా నీరు సమృద్ధిగా వస్తుండటంతో గుంటూరు, పల్నాడు జిల్లాలో ఖరీఫ్ సాగు చురుగ్గా సాగుతోంది. బుధవారం వరకు పల్నాడు జిల్లాలో 41 శాతం, గుంటూరు జిల్లాలో 77 శాతం విస్తీర్ణంలోనే ఇప్పటి వరకు పంటలు వేశారు. పల్నాడు జిల్లాలో మొత్తంగా 7లక్షల ఎకరాలలో వివిధ రకాల పంటలను సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం 2.87 లక్షల ఎకరాల్లోనే పంటల సాగు జరిగింది. గుంటూరుజిల్లాలో మొత్తం 3.24 లక్షల ఎకరాలకు గాను ఇప్పటి వరకు 2.50 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేశారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని 9 నియోజకవర్గాల్లో కనీసం 1.30 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం 18 వేల ఎకరాల్లోనే వరి సాగు చేశారు. ప్రస్తుతం నారుమళ్ల పోసి ఉంచారు. వచ్చే వారంలో నాట్లు ఊపందుకుంటాయని భావిస్తు న్నారు. వచ్చే నెల 15 వరకు వరి

2లో

పులిచింతల

భారాలు తగ్గించకుంటే మరో విద్యుత్ ఉద్యమం

గుంటూరులో అమర వీరుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

విద్యుత్ ఉద్యమ అమరవీరులకు వామపక్షాలు ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

విద్యుత్ వినియోగదారులపై విధిస్తున్న అదనపు ఛార్జీలను ఉపసంహరించుకోకపోతే బషీర్‌బాగ్ అమర వీరుల స్ఫూర్తితో మరో విద్యుత్ పోరాటం తప్పదని వామపక్షపార్టీల నాయకులు హెచ్చరించారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా 2000 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన ఉద్యమంలో అశువులు బాసిన అమరవీరులు బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి వర్థంతి సందర్భంగా వారి చిత్రపటాలకు బుధవారం గుంటూరు బ్రాడీపేటలోని సిపిఎం కార్యాలయంలో, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో వామపక్ష పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సిపిఎం గుంటూరు, పల్నాడు జిల్లా కార్యదర్శులు పాశం రామారావు, గుంటూరు విజయ్‌కుమార్, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి కె.రాంబాబు, గుంటూరు జిల్లా నాయకులు వి.రాధాకృష్ణమూర్తి, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు నరసింహారావు, సిపిఐ (ఎంఎల్) ప్రజాపోరు జిల్లా నాయకులు పి.కోటేశ్వరరావు, ఎంసిపిఐయు నాయకులు కె.శ్రీధర్ తదితరులు ప్రసంగించారు. విద్యుత్ సంస్కరణ, స్మార్ట్ మీటర్ల బిగింపు, విద్యుత్ ఛార్జీల పెంపుకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యమంలో అశువులు బాసిన అమరవీరుల స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. 2000 సంవత్సరం, ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెద్ద ఎత్తున పెంచిందని, దీనికి నిరసనగా వామపక్ష పార్టీలు దశలవారీగా ఆందోళన చేశాయన్నారు. చివరిగా చలో అసెంబ్లీకి

2లో

నరసరావుపేటలో అమర వీరుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అదృశ్యమైన మనీషా ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మండలంలోని జూలకల్లుకు చెందిన మనీషా అనే యువతి ఆత్మహత్య చేసుకుంటానంటూ లేఖ రాసి మంగళవారం అదృశ్యమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె బుధవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నర్సారావుపేటలోని బంధువుల ఇంటివద్ద ఉనట్లు పిడుగురాళ్ల పట్టణ సిఐ వెంకట్రావ్ తెలిపారు. బంధువుల మధ్య ఉన్న గొడవల కారణంగా మనీషా ఆత్మహత్య చేసుకుంటున్నాని లేఖలు రాసి ఇంటి నుండి వెళ్లి జూలకల్లు శివారులోని సాగర్ కెనాల్ వద్ద చెప్పులు, చున్నీ, సూసైడ్ నోట్ వేశారని, స్థానికుల సమాచారంతో తాము ఘటనా స్థలికి వెళ్లి దర్యాప్తు చేశామని చెప్పారు. నర్సరావుపేటలోని బంధువుల ఇంటివద్ద ఉన్న ఆమెను కుటుంబానికి అప్పగిస్తామని చెప్పారు.

రేపు పల్నాడుకు సిఎం, డిప్యూటీ సిఎం

- రాష్ట్ర వ్యాప్త వనమహోత్సవాన్ని ప్రారంభించనున్న చంద్రబాబు, పవన్‌కల్యాణ్
- జెఎన్‌టియు కాలేజీలో ఏర్పాట్లపై కలెక్టర్, ఎస్పీ పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్స వాన్ని నరసరావుపేట మండలం కాకానిలోని జెఎన్‌టియు కాలేజీలో శుక్రవారం నిర్వహించ నుండగా కార్యక్రమానికి సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ హాజరుకాను న్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జెసి సూరజ్ ధనుంజయ్, ఎస్పీ కె.శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. హెలిప్యాడ్ స్థలాన్ని, సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని సిఎం, డిప్యూటీ సిఎం ప్రారంభించనున్నారని, అందుకు అవసరమైన మొక్కలను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగానూ గ్రామ, పట్టణ, పాఠశాలల స్థాయిల్లోనూ ఏకకాలంలో మొక్కలు నాటేందుకు అవసరమైన మొక్కలను సరఫరా చేయాలన్నారు. కార్యక్రమాల్లో జిల్లా అటవీశాఖాధికారి కె.రామచంద్రరావు, ఆర్డీఓ పి.సరోజిని, ఆర్ అండ్ బి శాఖాధికారి రాజా నాయక్, డిఆర్‌ఓ వినాయకం పాల్గొన్నారు.

31నే సామాజిక పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వచ్చేనెల ఒకటో తేదీన ఇవ్వాల్సిన పింఛన్లను ఈనెల 31న ఇవ్వనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరు జిల్లాలో 2,57,390 పింఛను పల్నాడు జిల్లాలో 2,78,219 మంది ఉన్నారు. 31వ తేదీన తీసుకోలేని వారికి సెప్టెంబరు 2న ఇవ్వనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఆదివారం సెలవు దినం కావడం వల్ల ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

నాక్ గుర్తింపు పత్రాన్ని చూపుతున్న కళాశాల యాజమాన్యం, సిబ్బంది

న్యూటన్స్‌కు న్యాక్ గుర్తింపు

ప్రజాశక్తి- మాచర్ల : న్యూటన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలకు నేషనల్ అస్సెసెమెంట్ అండ్ అక్రిడేషన్ గుర్తింపు వచ్చింది. మాచర్ల సమీపంలోని కళాశాలలో జూన్ 25, 26వ తేదీల్లో న్యాక్ కమిటీ పరిశీలన చేపట్టింది. తరగతి గదులను, లాబరేటరీస్, గ్రంథాలయాన్ని, స్పోర్ట్స్ అండ్ గేమ్ సదుపాయాలను, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్‌ను, పరీక్ష కేంద్రాన్ని, హాస్టల్ సదుపాయాలను, ఆర్వో ప్లాంట్‌ను, హార్వెస్ట్ ప్లాంట్‌లను, సోలార్, బయో గ్యాస్ రెన్వాల్ ఎనేర్జి, కళాశాల ఓపెన్ థియేటర్, కళాశాల పచ్చదనం, తదితర సదుపాయాలను పీర్ కమిటీ పరిశీలించింది. అనంతరం వారు న్యూఢిల్లీలోని కేంద్ర కార్యాలయంలో నివేదించడంతో న్యూటన్స్ కళాశాలకు జాతీయ గుర్తింపును ప్రకటించారు. కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ జున్నా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కళాశాలకు గుర్తింపు రావటం శుభ పరిణామమని అన్నారు. ఇందుకు కృషి చేసిన వారికి అభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి సహాయ సహకారాలను అందించిన పూర్వ విద్యార్థులకు, వారి తలిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

20 మంది సిద్ధార్థ ఫార్మసీ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా : నరసరావుపేట మండలం జొన్నలగడ్డ పరిధిలోని సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ రంగంలో ప్రఖ్యాత దివీస్ లేబరేటరీ సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ విద్యార్థులు 20 మంది ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్‌ఎస్‌కె.ప్రసాదరావు బుధవారం తెలిపారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు తక్కువ వ్యవధిలో తమ కాళ్లపై తాము నిలబడేలా ఫార్మసీ విద్య భరోసానిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో ఈ రంగం ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని సాంకేతిక పరిజ్ఞానంతో బోధన అందిస్తున్నామని, తద్వారా ఫార్మసీ రంగంలో ఉన్నతంగా స్థిరపడే అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. కళాశాలలో అత్యాధునిక నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అనుభవం కలిగిన అధ్యాపకులుచే బోధన అందిస్తున్న నేపథ్యంలో దివీస్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు 50 మంది విద్యార్థులు హాజరవగా 20 మంది ఉద్యోగాలు సాధించారని చెప్పారు. ఎంపికైన వారికి శిక్షణ కాలంలో వార్షిక వేతనం రూ.2.40 లక్షలు దక్కుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఉద్యోగాలు సాధించిన వారిని అభినందించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అజయ్‌బాబు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కె.రమేష్, ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ బి.పరిమళ, కంపెనీ హెచ్‌ఆర్ ప్రతినిధి కె.రామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ తనిఖీ

ప్రజాశక్తి – వినుకొండ : డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పల్నాడు జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ వినుకొండ కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌ను సందర్శించారు. ఎన్టీఆర్ వైద్య సేవ రోగుల వార్డులను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎన్టీఆర్ వైద్య సేవపై జనరల్ మెడిసిన్, గైనకాలజీ వార్డులోని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఉచితంగా భోజనం, మందులు చికిత్సలు అందజేస్తున్నారని వ్యాధిగ్రస్తులు తెలిపారు. జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో జిల్లావ్యాప్తంగా ఉన్న నెట్వర్క్ హాస్పిటల్, ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా టెస్టులు, మందులు, భోజనం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు అధికమవుతున్న నేపథ్యంలో హాస్పిటల్స్ సందర్శించారని తెలిపారు. ఈ సీజన్లో వచ్చే డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులకు ఉచితంగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో చూస్తారని, రోగులు ఎటువంటి భయం లేకుండా ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా సేవలు పొందవచ్చున్నారు. ఉచితంగా టెస్టులు మందులు భోజనం తీసుకుని మీకు వచ్చిన రోగము ను నయం చేసుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం వినియోగించుకోవాలని జిల్లా కో–ఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ వివరించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అబ్దుల్ రజాక్ వైద్య మిత్ర మాచర్ల బుజ్జి టీమ్ లీడర్ ప్రశాంతి రత్నం డీఈఓ సాగర్ పాల్గొన్నారు.

మనీషాపై ఒత్తిడేమీ చేయలేదు

తనిఖీల్లో సరుకుల నిల్వ తేడాలు గుర్తింపు : తహశీల్దార్

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

రేషన్ దుకాణం విషయమై మనీషా పై ప్రభుత్వం నుండి ఎటువంటి ఒత్తిడీ చేయలేదని తహశీల్దార్ మధుబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని జూలకల్లుకు చెందిన 49వ నంబర్ షాపును 18 ఏళ్లుగా మనీషా తండ్రి రాముడు నిర్వహిస్తున్నారని, ఆయన మరణం తర్వాత భార్య పేరు మీద రేషన్ షాపు నిర్వహణ జరుగుతోందని తెలిపారు. ఆగస్టు నెల పంపిణీ కూడా మనీషా కుటుంబ సభ్యులే నిర్వహించారని, సెప్టెంబర్ నెలకు సంబంధించి సరుకులు పంపిణీ కూడా రేషన్ దుకాణానికి పంపించామని తెలిపారు. బుధవారం దుకాణాల తనిఖీల్లో భాగంగా షాపు తనిఖీ చేయగా సరుకుల నిల్వలో అవకతవకలు గుర్తించామని, నేడు సివిల్ సప్లయీస్ అధికారులతో పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని తెలిపారు.

వాకింగ్ ట్రాక్‌కు నూతన కమిటీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కొరిటీపాడు ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం బుధవారం జరిగింది. ఎమ్మెల్యే గల్లా మాధవి నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గలో అతిపెద్ద ట్రాక్ ఇదేనని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు త్వరలో మొదలు పెట్టేలా కార్పొరేషన్ కమిషనర్‌తో చర్చిస్తానని అన్నారు. కమిటీ ప్రెసిడెంట్‌గా కన్నసాని బాజీ, సెక్రటరీ బెజవాడ శివరామకృష్ణరెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌లుగా ఇమాడాబత్తిని కోటేశ్వరరావు, అన్నం గంగాధర్, ట్రెజరర్ ఓబులరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.

ఐదు పాఠశాలలకు క్రీడా అవార్డులు

ప్రజాశక్తి – సత్తెనపల్లి రూరల్

పల్నాడు జిల్లాలో ఐదు స్కూల్స్‌కు స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్ అవార్డులు ప్రకటించారు.వాటిలో సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన రెండు స్కూల్స్ ఉన్నాయి. చిలకలూరిపేట ఏఎంజీ హైస్కూల్ 900 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. సత్తెనపల్లి మండలం నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 143 పాయింట్లతో రెండోవ స్థానంలో నిలవగా చిలకలూరిపేట నియోజకవర్గం పసుమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 115 పాయింట్లతో మూడో స్థానం లో నిలిచింది. సత్తెనపల్లి పట్టణంలోని సుగాలీ కాలనీ ఉన్నత పాఠశాల 90 పాయింట్లతో నాల్గవ స్థానం , వినుకొండ నియోజకవర్గం శ్యామల్యాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 75 పాయింట్లు తో ఐదోవ స్థానంలో నిలిచాయి. సత్తెనపల్లి మండలం నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత కు గత సంవత్సరం కూడా రెండో స్థానంలో నిలిచి అవార్డు ను దక్కించుకుంది.క్రీడా అవార్డుల క్రీడా దినోత్సవం సందర్భంగా గురువారం పల్నాడు జిల్లా కేంద్రంలో మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే కార్యక్రమంలో అవార్డులు ప్రదానం చేస్తారని వ్యాయామ ఉపాధ్యాయులు లాకు పిచ్చయ్య బుధవారం తెలిపారు.

ఉపాధి హామీ పనుల్లో రూ.10 లక్షల రికవరి

ప్రజాశక్తి – పెదనందిపాడు

మండల కేంద్రమైన పెదనందిపాడులో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది, ప్రాజెక్టు డైరెక్టర్ ఉమాదేవి మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ పనుల కింద రూ.7 కోట్ల వరకు చెల్లింపులు జరిగాయని, అందులో రూ.5 కోట్ల కూలీలకు, రూ.2 కోట్ల మెటీరియల్ కాంపౌండ్‌కు వినియోగించారని తెలిపారు, నిధుల్లో అవకతవకలు జరిగిన దష్ట్యా మండలంలో రూ.10 లక్షల ఇరవై ఐదు వేలు రికవరీ రాసినట్లు చెప్పారు. ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ తనిఖీ సరిగ్గా జరగటం లేదని గుర్తించామన్నారు. అన్ని గ్రామాల్లో ప్లాంటేషన్ గురించి తనిఖీ నిర్వహించామని అబ్బినేనిగుంటపాలెంలో మొక్కలు ఎండిపోయినట్లుగా గుర్తించామని తెలిపారు. కొప్పర్రులో హార్టికల్చర్ విభాగం కింద మునగ చెట్లు నాటిన పర్యవేక్షణ లోపించడంతో ఎండిపోయినట్లు గుర్తించామన్నారు. కార్యక్రమంలో డ్వామా విజిలెన్స్ ఆఫీసర్ విజయలక్ష్మి, అంబుడ్స్‌మెన్ పర్సన్ సంతోష కౌముది, ఇంచార్జ్ ఎంపీడీవో సాయిలీల, ఏపీడి శివన్నారాయణ, ఏపీవో సాంబశివరావు పాల్గొన్నారు.



షోరూమ్ ప్రారంభిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

వస్త్ర షో రూమ్ ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి – మంగళగిరి

వస్త్ర వ్యాపారంలో తమదైన శైలితో మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు మంచి నాణ్యత ప్రమాణాలతో కూడిన వస్త్రాలు అతితక్కువ ధరకే అందిస్తున్న చిల్లపల్లి నాగేశ్వరావు అండ్ సన్స్ అధినేత చిల్లపల్లి శ్రీనివాసరావు ఏర్పాటు చేసన నూతన వస్త్ర షో రూమ్‌ను బుధవారం మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. మంగళగిరి లోని తెనాలి ఫ్లై ఓవర్ వద్ద నూతన వస్త్ర షోరూమ్ సిఎన్‌ఆర్ హ్యాండ్లుమ్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మంచి నాణ్యత ప్రమాణాలతో చేనేత మగ్గం పై నేసిన వస్త్రాలను ప్రజలకు అందించాలనే ఉద్దేశంతోనే ఈ షోరూమ్ అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. అలానే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేనేత వస్త్రాలకు బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నారని తెలిపారు. ఆయన పిలుపు మేరకు ప్రజలకు అతి తక్కువ ధరలో చేనేత వస్త్రాలు అందించాలనేది సిఎన్‌ఆర్ హాండ్లుం ప్రత్యేకత అని అన్నారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

ఎంప్లాయిమెంట్ ఆఫీసులో రేపు జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో ఈనెల 30న గుంటూరు, గుజ్జనగుండ్ల సెంటర్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కె.రఘు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో ఫెయిర్ డీల్ క్యాపిటల్, జాస్పర్ ఇండస్ట్రీస్, ముత్తూట్ ఫైనాన్స్, సోలిడార్ హెచ్‌ఆర్, జండ్రాయిట్ ఎస్‌ఆర్ సొల్యూషన్స్, సౌర్య బిజినెస్ సొల్యూషన్స్, హెచ్‌డిఎఫ్‌సి, పేటిఎం కంపెనీలు హాజరవుతాయని, కావున టెన్త్, ఇంటర్, డిగ్రీ, బి.టెక్, ఎంబిఎ, పిజి వరకూ చదువుకున్న, 18–35 సంవత్సరాల మధ్య కలిగిన అభ్యర్థులు హాజరు కావచ్చున్నారు. బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లు జిరాక్స్, ఆధార్ జిరాక్స్, పాస్‌పోర్ట్‌సైజు ఫొటోతో నేరుగా ఉదయం 10గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకూ జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు.

నిండుకుండల్లా సాగర్, పులిచింతల

(మొదటి పేజీ తరువాయి)

సాగుకు అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పల్నాడు జిల్లాలో పత్తి విస్తీర్ణం పెరగనుంది. సాధారణ విస్తీర్ణం 2.68 లక్షల ఎకరాలు కాగా ఇప్పటి వరకు 1.50 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది.

నాగార్జున సాగర్ జలాశయానికి నీరు వస్తుండటంతో ఈ ఏడాది మిర్చి సాగు పెరుగుతుందని భావించినా ఇంకా పూర్తిగా ఊపందుకోలేదు. జిల్లాలో 50 వేల ఎకరాల్లో కంది సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు 20 వేల ఎకరాల్లో సాగు చేశారు. ఉమ్మడి జిల్లాలో జిల్లాల్లో గత ఏడాది 1.40 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు జరగ్గా ఈఏడాది 1.80 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు జరగవచ్చునని అంచనా వేస్తున్నారు. ఇప్పటి వరకు 70 వేల ఎకరాల్లోనే మిర్చి సాగు చేశారు. గుంటూరు జిల్లాలో పత్తి సాగు 68 వేల ఎకరాల్లో జరుగుతుందని అంచనా ఉండగా ఇప్పటి వరకు 50 వేల ఎకరాల్లో వేశారు. జిల్లా పరిధిలోని డెల్టాలో వరి సాగు 1.64 లక్షల ఎకరాల్లో జరుగుతుందని అంచనా వేయగా ఇప్పటి వరకు 1.30 లక్షల ఎకరాల్లో వేశారు. దాదాపు లక్ష ఎకరాల్లో వరి వెదపద్ధతిలోసాగు చేయగా మరో 30 వేల ఎకరాల్లో నాట్లు పద్ధతిలో సాగు చేశారు. మినుము, పెసర, పసుపు తదితర పంటలు మొత్తంగా 10 వేల ఎకరాల్లో సాగయ్యాయి.

భారాలు తగ్గించకుంటే మరో విద్యుత్ ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

పిలుపునిచ్చిన నేపథ్యంలో హైదరాబాదులోని బషీరాబాద్ వద్ద ప్రభుత్వం పోలీస్ కాల్పులు జరిపి ముగ్గురు ఉద్యమకారులను బలిగొన్నదన్నారు. ఈ ఉద్యమం ఫలితంగా నాటి ప్రభుత్వం ఎన్నికల్లో ఓడిపోయిందని గుర్తు చేశారు. మళ్లీ అదే విధానాలను నేటి ప్రభుత్వాలు కూడా అమలు చేస్తున్నాయన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం ట్రూ ఆఫ్ చార్జీలు, సర్దుబాటు ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచిందని, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల బిగించే ప్రయత్నం చేసిందన్నారు. నేడు స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు ప్రయత్నిస్తుందని, కీలకమైన విద్యుత్ రంగాన్ని అదానీ, అంబానీలకు అప్పగించడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెగబడిందని విమర్శించారు. కేంద్ర సూచించిన విద్యుత్ సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే రుణాలు పొందే విధానం రూపొందించిందన్నారు. విద్యుత్ రంగం ప్రైవేటు వ్యక్తుల స్వంత ఆస్తిగా మారిపోతే మొత్తం దేశ ప్రజల భవిష్యత్తే అంధకారంగా మారిపోతుందన్నారు. కులం, మతం, భాష, ప్రాంతం భావోద్వేగాలు రగిలించడం ద్వారా ప్రజల్ని మత్తులో ఉంచి విద్యుత్ సంస్కరణలు అమలు చేయించుకునే ప్రయత్నంలో బడా కార్పొరేట్లు, బిజెపి ఉన్నాయని విమర్శించారు. ఆ పార్టీకి టిడిపి, జనసేన, వైసిపి వంతపాడుతున్నాయని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. గుంటూరులో సిపిఎం జిల్లా నాయకులు వై.నేతాజీ, ఇ.అప్పారావు, బి.శ్రీనివాసరావు, ఎం.ఎ చిష్టి, వై.కృష్ణకాంత్, కె.నాగేశ్వరావు, వై.కృష్ణ, అక్బర్, వేణుగోపాలరావు, ముత్యాలరావు, ఖాసిం షహీద్ పాల్గొన్నారు. పల్నాడులో సభకు సిపిఎం నాయకులు కె.రామారావు అధ్యక్షత వహించగా నాయకులు డి.శివకుమారి, జి.మల్లేశ్వరి, సిలార్ మసూద్, మస్తాన్‌వలి, సిపిఐ నాయకులు షేక్ సైదా, ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి రెడ్ బాష, పిడిఎం నాయకులు వై.వెంకటేశ్వరరావు, రామకృష్ణ, సమైక్యాంధ్ర ముస్లిం మైనారిటీ జెఎసి నాయకులు షేక్ జిలాని మాలిక్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ కిందపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఈపూరు : ట్రాక్టర్ కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని బుధవారం చోటుచేసుకుంది. వివరాలు. అగ్నిగుండాల గ్రామం మాచర్ల సంగీతరావు(38) పొలంలో దమ్ము చేసేందుకు ట్రాక్టర్‌ను తీసుకొని వెళ్లాడు. ట్రాక్టర్ అదుపు తప్పి పక్క పొలంలో వెళ్తున్న సంగీతరావుపై బోల్తా కొట్టి పడింది. దీంతో ఊపిరాడక సంగీతరావు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 57,286
మిర్చి ఎగుమతి	: 54,615
మిర్చి నిల్వ	: 20,873

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,000 - 16,000
నెం.5	9,100 - 13,000
273	11,200 - 13,000
341	8,000 - 15,000
4884	8,000 -15,000
సూపర్ 10	8,000 -15000
	నాన్ ఏసి
తేజ	7,500 - 18,500
బడిగి	8,000 - 17,000
దేవనూరు డీలక్స్	9,000- 13,500
తాలుకాయలు	4,500 - 12,000
	ఏసి
334	9,000 -15,000
నెం.5	11,000 - 11,000
273	12,500 - 12,500
341	9,000 - 13,000
4884	11,000 -15,700
తేజ	8,000 - 18,600
బడిగి	10,000 - 16,000
దేవనూరు డీలక్స్	10,000- 14,000
తాలుకాయలు	5,000 - 11,000

బైక్‌స్టంట్లు ప్రాణాలు హరిస్తాయి : డిఎస్‌పి

ప్రజాశక్తి - మంగళగిరి

బైక్‌స్టంట్‌లు చేస్తూ ఇష్టారాజ్యంగా ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్న పదిమంది మైనర్లను మంగళగిరి పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళగిరిలో మైనర్లు బైక్ స్టంట్‌లు చేస్తున్న దశ్యాల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావటంతో పోలీసులు స్పందించి చర్యలకు ఉపక్రమించారు. వీరందరితోపాటు వారి తల్లిదండ్రులను డిఎస్పీ కార్యాలయం పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. డిఎస్పి మురళీకష్ణ మాట్లాడుతూ బైక్ స్టంట్‌ల నేపథ్యంలో ఏదైనా ప్రమాదం జరిగి గాయాలపాలైనా, ప్రాణాలు కోల్పోయినా ఈ నష్టాన్ని ఎవరూ తీర్చలేరని అన్నారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మంగళగిరి పట్టణ సీఐ వినోద్ కుమార్ మాట్లాడుతూ మంగళగిరి ప్రాంతంలో యువత బైక్ స్టంట్‌లు చేస్తూ ప్రమాదకర కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అన్నారు. సోషల్ మీడియాలో

లైకుల కోసం ప్రమాదకర కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు. మైనర్లకు బైక్ స్టెంట్లు నేర్పించే ఓ యువకుడుపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. పలువురు మైనర్లకు చెందిన పది బైకులను స్వాధీనం: చేసుకున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తిరిగి ఇలాగే పనిరావతమైతే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

నిర్మల ఫార్మసీ కళాశాలలో స్టూడెంట్ కౌన్సిల్ సెల్, మంగళగిరి గ్రామీణ పోలీస్ డిపార్ట్మెంట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య వక్తగా ట్రైనీ డిఎస్పి ఎం.భార్గవి హాజరై విద్యార్థులకు సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కల్పించారు. టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందేకొద్దీ సైబర్ నేరాలు సవాలుగా మారుతున్నాయని అన్నారు. వీటిపై విద్యార్థులు అవగాహన కల్పించుకొని వారి వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించే బాధ్యత తీసుకోవాలన్నారు. అపరిచితుల నుండి ఫోన్ కాల్స్, మెసేజెస్, ఈమెయిల్ ద్వారా ఎటువంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వకూడదన్నారు. ముఖ్యంగా ఓటీపీలను షేర్ చేయవద్దని సూచించారు. పాస్‌వర్డ్‌లను భద్రపరచుకునే విధానాలుపై వివరించారు. అంతేకాకుండా బాలికలు సోషల్ మీడియాలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో, వారి ప్రొఫైల్ పిక్చర్స్, వారి వ్యక్తిగత సమాచారంపై తీసుకునే జాగ్రత్తలను తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి నిర్మల జ్యోతి, ప్రిన్సిపల్ డాక్టర్ బి పాల్ రెడ్డి, స్నేహా మహిళా మండలి అధ్యక్షురాలు వల్లభనేని వాణి, స్టూడెంట్ కౌన్సిల్ కోఆర్డినేటర్ డాక్టర్ కే సౌజన్య, స్టూడెంట్స్ యాంటీ రాగింగ్ సెల్ కోఆర్డినేటర్ స్వాతి, కళాశాల విభాగాధిపతులు, జాతీయ సేవా పథకం విద్యార్థులు, బీఫార్మసీ, ఫార్మాడి విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ పికెటింగ్

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని లగడపాడు గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు పెదకూరపాడు ఎస్ఐ బాలునాయక్ బుధవారం తెలిపారు. వైసీపీలోనే రెండు గ్రూపులు మధ్య గత కొంతకాలంగా గొడవలు రేగుతున్నాయి. సత్తనపల్లి డిఎస్‌పి గురునాథ్ బాబు ఆ గ్రామాన్ని పరిశీలించారు. శాంతియుతంగా ఉండాలని కోరారు. రెచ్చగొట్టే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు ఉంటామన్నారు.

వ్యక్తి అదశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-మేడికొండూరు

వ్యక్తి అదశ్యంపై కేసు నమోదు చేసినట్లు మేడికొండూరు ఎస్ఐ డేవిడ్ రాజు బుధవారం తెలిపారు. ఆయన వివరాల మేరకు.. మండలంలోని మేజర్ పంచాయతీపేరేచర్ల నగరవనం సమీపంలో నివసిస్తున్న కొల్లిపర సైమన్ కుమారుడు అరుణ్ కుమార్ ఈ నెల 12వ తారీఖున ఉదయం ఆరు గంటల సమయంలో ఇంట్లో నుండి బయటకు వెళ్లాడు. తిరిగి రాలేదని, ఎంత వెతికినా అతని ఆచూకీ లభించలేదు. ఇంటి నుండి వెళ్లేటప్పుడు అరుణ్ కుమార్ పసుపు రంగు గల చొక్కా,గోధుమ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, అతని ఎత్తు 5.4 అడుగులు వయసు 39 సంవత్సరాల అని, మేడికొండూరు పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డేవిడ్ రాజు తెలిపారు.అరుణ్ కుమార్ ఆచూకీ తెలిసినవారు. 8688831382 నెంబర్లో సంప్రదించాలని తెలియజేశారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, DARSI

I.P.No. 2/2021

Chilukuri Rami Reddy ...Petitioner

Vs

M/s. Sri Sai Krishna Milk Line, Annavaram and others ...Respondents

To

R3. Korrapati Aruna, W/o.Venkata Prasad, Partner of M/s. Sri Sai Krishna Mill Line, R/o Flat No.101, Sri Satya Sai Homes, 7/1, Chandramouli Nagar, Guntur - 522007, Guntur Town, Mandal & District.

Whereas the above named petitioner has instituted a Creditors Insolvency Petition against you and others for the reliefs mentioned in the petition. The case ins posted to **04.09.2024** for your appearance. Hence you are hereby appear in this Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the petition, on the day of **4th September 2024 at 10.00 A.M.** to answer the petition. Please take notice that in default of your appearance on the before mentioned the petition will be heard in determine in your absence.

By order of the Court

Veresi Ramana Reddy
Advocate for the petitiner,
DARSI, **Cell: 9441275441.**

ఒరిజినల్ మార్కుల సర్టిఫికెట్ పోయినది

పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ గ్రామానికి చెందిన దుగ్గి రాజేశ్వరి తండ్రి పెద్ద తాతారావు కు సంబంధించిన ఒరిజినల్ పదోతరగతి మార్కుల సర్టిఫికెట్ పోయినది. తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ జిల్లా కాప్రా మండలం చర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2018-2019 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివి ఉత్తీర్ణత పొందిన ఒరిజినల్ మార్కుల సర్టిఫికెట్ రెంటపాళ్ళ నుండి సత్తెనపల్లి ఆర్టీసీ బస్సులో వస్తుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయ గలరు.

ఇట్లు
దుగ్గి రాజేశ్వరి, తండ్రి పెద్ద తాతారావు,
రెంటపాళ్ళ గ్రామం, పల్నాడు జిల్లా.
సెల్ నెం **9000857048**

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

Creditor I.P. 11/2024

Between :
Talluri Suryanarayana . ..... పిటీషనర్

ఎదిరి

Singamsetty Hema Rama Venkata Krishna Prasad & another ..... రెస్పాండెంట్స్

To,
R1 : Singamsetty Hema Rama Venkata Krishna Prasad, S/o Sri Ramulu, D.No. 22-4-5, Kothapet, Tenali.

పై నెంబరులో పిటీషనర్ మీపై సదరు కోర్టులో క్రెడిటార్ ఇన్ సాల్వెంట్ పిటీషన్ దాఖలు చేసియున్నందున మీ హాజరు నిమిత్తం ది. 20-9-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా : 20-9-2024

ఎన్.వి.మహేశ్వరరావు,
పిటీషనర్ తరఫు అడ్వకేటు, తెనాలి.
సెల్ నెం. **96761 58237**

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, DARSI

I.P.No. 2/2021

Chilukuri Rami Reddy ...Petitioner

Vs

M/s. Sri Sai Krishna Milk Line, Annavaram and others ...Respondents

To

R3. Korrapati Aruna, W/o.Venkata Prasad, Partner of M/s. Sri Sai Krishna Mill Line, R/o Flat No.101, Sri Satya Sai Homes, 7/1, Chandramouli Nagar, Guntur - 522007, Guntur Town, Mandal & District.

Whereas the above named petitioner has instituted a Creditors Insolvency Petition against you and others for the reliefs mentioned in the petition. The case ins posted to **04.09.2024** for your appearance. Hence you are hereby appear in this Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the petition, on the day of **4th September 2024 at 10.00 A.M.** to answer the petition. Please take notice that in default of your appearance on the before mentioned the petition will be heard in determine in your absence.

By order of the Court

Veresi Ramana Reddy
Advocate for the petitiner,
DARSI, **Cell: 9441275441.**

IN THE HON'BLE COURT OF THE IX ADDL. CHIEFJUDGE-CUM-MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, CITY CIVIL COURTS, AT :: HYDERABAD

M.V.O.P.NO.2208 OF 2022

Between:
Smt. P.Mariyamma & 2 others ...Petitioners

And

Sri G.Sarath Chandra & 2 others ...Respondents

To
R2
Sri Vemula Srinivasu S/o. Venkatayya, Aged: Major, Occ: Owner of vehicle Auto bearing No. AP 39 V 2175, R/o. H.No. 26-16-282/3, 7th Line, Adarsh Nagar, Guntur, Andhra Pradesh - 522 005

NOTICE

Take Notice that the above claimants filed above OP for compensation against you. The case is posted to 30-09-2024 for your appearance. Hence appear before the above said Court on **30-09-2024** at **10.30** am or else the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)

C.S. Choudary, M.A., B.L.,
Advocate
H.No. 13-6-439/1/A/29,
Balaji Nagar, Gudimalkapur,
Hyderabad - 500 006, Telangana State.

ప్రకటన

నా క్లయింటు అయిన తిరుమలశెట్టి వెంకట రమణమూర్తి గారి నుండి సంజాయిషీ పొంది ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థి నా క్లయింటు తల్లిగారైన లేటు.తిరుమలశెట్టి లలితకుమారి గారి స్వాధీన సంపూర్ణ అనుభవ హక్కుభుక్తములందు గల నవులూరు గ్రామం తాలూకు డి.నెం.800రులో ప్లాటు నెం.6 రు దాఖలా చ.గ.386ల స్థలమును వీలునామాను వ్రాసియున్నారు. దరిమిలా సదరు తిరుమలశెట్టి లలితకుమారి గారు మరణించియున్నందు వారి మరణానంతరము నా క్లయింటు అయిన తిరుమలశెట్టి వెంకటరమణమూర్తి గారికి సంక్రమించిన చ.గ. 386ల నివేశన స్థలమును వారు వారి భార్యగారికి దఖలు పరచుటకు నిర్ణయించుకొని యున్నారు. సదరు ఆస్థిపై ఏవిధమైన అభ్యంతరములు వున్నయడల వారం రోజులలోగా తెలియజేయగలరు. అట్లు అభ్యంతరములు తెలియజేయని యెడల తదుపరి నా క్లయింటుపై వచ్చే అభ్యంతరములు, పేచీలు చెల్లనేరవు.

షెడ్యూలు: గుంటూరు. డి. మంగళగిరి సబ్.డి. యిలాకా నవులూరు గ్రామం తాలూకు డి.నెం. 800రు య.1.38 సెంట్లు మింజుమలె ప్లాటు నెం.6రు దాఖలా చ.గ.386లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు:
తూర్పు:నేషనల్ టుబాకో కంపెనీ వారి ఆస్థి. అ.55లు
పడమర:అ.24లు వెడల్పు గల బజారు అ.55లు
దక్షిణం:ప్లాటు నెం.5రు స్థలం. అ.65.6లు
ఉత్తరం:ప్లాటు నెం. 7రు. అ.65.6లు

ఇట్లు,
అడ్వకేట్స్
ఏనుగుల సురేష్
కంతంనేని పావని కుమారి
మొబైల్ నెం.9866275515

కోర్టు నోటీసు

మహారాజశ్రీ మంగళగిరి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A.No. 206/2024 in I.A.No. 950/2022 in O.S.No. 234/2015

బిట్వీన్:
సింహాద్రి కోటేశ్వరమ్మ ...పిటీషనర్/ ప్రతివాది

మరియు

సింహాద్రి ఆదిలక్ష్మి ....రెస్పాండెంట్ / వాది

టు,
సింహాద్రి ఆదిలక్ష్మి, భర్త. లేటు చెన్నారెడ్డి, రావెల గ్రామం, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది దాఖలు చేసిన I.A.No. 950/2022 పిటీషన్ ది.20-02- 2024 శ్రీ కోర్టువారు డీఫాల్ట్ క్రింద డిస్మిస్ చేసినందున, సదరు పిటీషన్‌ను రెస్టోరేషన్ కోరుచూ ప్రతివాది I.A. No. 206/2024 గా దాఖలు చేసి, సదరు పిటీషన్ లో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించిననూ, మీరు తీసుకొనక కాలయాపన చేసినందున శ్రీ కోర్టు వారు మీకు సబ్ స్టిట్యూట్ సర్వీసు ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డర్ వేయగా, సదరు ఆర్డర్ ప్రకారము మీరు ది. 30-09-2024 తేదీన ఉదయం 10.30 గం.లకు పై తెల్పిన కోర్టునకు మీరు స్వయంగా గానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ, హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి,తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది. 30-09-2024

కె.వి. శ్రీరామ సుబ్బారావు,
పి. బీబీజాన్,
పిటీషనర్ / ప్రతివాది తరఫు అడ్వకేట్స్
అరండల్ పేట, గుంటూరు.
సెల్: 98491 87315

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఐ.పి. నెం. 33/2024

బిట్వీన్ :
తిన్నవారి శివశంకరరావు ... పిటీషనర్ / బాకీదారుడు

వర్సెస్

కటకంశెట్టి రాంబాబు అండ్ అదర్స్ (1 టు 20) .... రెస్పాండెంట్స్

బహిరంగ ప్రకటన (జనరల్ నోటీసు)

యిందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా గుంటూరుజిల్లా, తెనాలి మండలం, నందివెలుగు గ్రామం, డోర్ నెం. 3-58 టి.సాంబశివ రావు, గారి కుమారుడు తిన్నలూరి శివశంకరరావు గారు గేదెల వ్యాపారం మరియు మొక్కజొన్న కమిషన్ వ్యాపార ంచేయుచూ అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి యున్నారు. సదరు వ్యాపారంలో నష్టం వచ్చియున్నది. అధిక వడ్డీలు భారమై వున్నందున రెస్పాండెంట్స్ పిటీషనర్‌పై బాకీల గురించి ఒత్తిడి చేయుచున్నందున పై తెలిపిన రెస్పాండంఎట్స్‌పై ఐ.పి.నెం. 33/2024 తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు నందు దాఖలు చేసి తనను దివాలాదారునిగా తీర్మానించ వలసినదిగా కోరియున్నారు. కనుక ఇంకను ఎవరికైనా సదరు పిటీషన్ విషయంపై ఆక్షేపనలుండిన ది. 25-9-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 25-9-2024

గజ్జా శ్రీనివాసరావు, ఎం.ఎ., ఎల్ఎల్.బి.,
పిటీషనర్ తరఫు న్యాయవాది,
తెనాలి. సెల్ నెం : 94405 30871.

IN THE HON'BLE COURT OF THE IX ADDL. CHIEFJUDGE-CUM-MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, CITY CIVIL COURTS, AT :: HYDERABAD

M.V.O.P.NO.2208 OF 2022

Between:
Smt. P.Mariyamma & 2 others ...Petitioners

And

Sri G.Sarath Chandra & 2 others ...Respondents

To
R2
Sri Vemula Srinivasu S/o. Venkatayya, Aged: Major, Occ: Owner of vehicle Auto bearing No. AP 39 V 2175, R/o. H.No. 26-16-282/3, 7th Line, Adarsh Nagar, Guntur, Andhra Pradesh - 522 005

NOTICE

Take Notice that the above claimants filed above OP for compensation against you. The case is posted to 30-09-2024 for your appearance. Hence appear before the above said Court on **30-09-2024** at **10.30** am or else the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)

C.S. Choudary, M.A., B.L.,
Advocate
H.No. 13-6-439/1/A/29,
Balaji Nagar, Gudimalkapur,
Hyderabad - 500 006, Telangana State.

పెదకూరపాడు నియోజకవర్గంలో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు సిఎం కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బెల్లంకొండ

రాజధాని అభివృద్ధిలో భాగంగా పల్నాడు జిల్లాలో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేయడం శుభపరిణామమని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు. పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధికి లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు అదృష్టంగా భావిస్తున్నామని, ఔటర్ రింగ్ రోడ్డును ఆనుకుని ఉన్న పెదకూరపాడు, అమరావతి మండలాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుతో నియోజకవర్గానికి మౌలిక వసతులు సమకూరుతాయని చెప్పారు. లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుతో ఇతర రంగాల పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉంటుందని నూతన పరిశ్రమల స్థాపనతో నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అమలు చేసేలా లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు అధికారులు వేగంగా పని చేయాలని కోరారు.

విధుల్లోకి నూతన కమిషనర్ సుభాష్ చంద్రబోస్

ప్రజాశక్తి - వినుకొండ

పురపాలక సంఘ కమిషనర్‌గా సుభాష్ చంద్రబోస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన టి.కృష్ణవేణి సాధారణ బదిలీల్లో భాగంగా నిడదవోలు బదిలీ కాగా ఆమె స్థానంలో విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న సుభాష్ చంద్రబోస్‌ను నియమించారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది స్వాగతం చెప్పి శుభాకాక్షంలు తెలిపారు.

ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న తహశీల్దార్

ఎరువుల, విత్తనాలు అధిక ధరలకు అమ్మితే చర్యలు

ప్రజాశక్తి పెదకూరపాడు

ఎరువులు అధిక ధరల అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ దానియేలు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఆయన బుధవారం తనిఖీ చేశారు. చట్ట ప్రకారం లైసెన్స్ కలిగిన వాటిని మాత్రమే అమ్మాలన్నారు. బియ్యం స్టాక్ పాయింట్‌ను కూడా ఆయన పరిశీలించారు. బియ్యానికి మరొక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన చేస్తున్నామని చెప్పారు.

నన్ను తొలగించాలని చూస్తున్నారు..

అధికారులకు మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు వినతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ నుండి తనను తొలగించాలని చూస్తున్నారని మండలంలోని నందిగామకు చెందిన చాగంటి లక్ష్మి బుధవారం అధికారులకు వినతిపత్రాలు అందచేశారు. 2021 నుండి నందిగామ జెడ్‌పి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్నానని, తనపై ఆరోపణలేమీ లేవని చెప్పారు. తనను కొనసాగించాలని తహశీల్దార్ కెఎస్.చక్రవర్తి ఎంపిడిఒ జివి.సత్యనారాయణ, ఎంఇఒ శీనివాసరావుకు వినతి పత్రాలు ఇచ్చారు.

విద్యుత్ రంగ పరిరక్షణకు అమరుల స్ఫూర్తితో పోరాటాలు

ప్రజాశక్తిసత్తెనపల్లి

బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పుతుంబాక భవన్లో ఎం.హరిపోతురాజు అధ్యక్షతన జరిగిన విద్యుత్ ఉద్యమ అమరవీరుల సంస్మరణ సభలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అనుసరించిన వినాశకర విద్యుత్ విధానాలను ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని, విద్యుత్ సంస్కరణలను మరింత తీవ్రతరం చేస్తోందని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల పేరుతో రిలయన్స్, సత్యసాయి వంటి కార్పొరేట్ సంస్థలకు లాభాలు కట్టబెడుతూ ప్రజలపై స్మార్ట్ మీటర్ల భారాలను మోపేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోందన్నారు. విద్యుత్ ట్రాన్స్‌కో, డిస్కో విభాగాలను కార్పొరేట్లకు కట్టబెట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయని, తద్వారా ప్రజలపై మరింత భారాల పడే ప్రమాదం ఉందని చెప్పారు. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు యత్నిస్తున్నారని, ఈ విధానాలను మానుకోవాలని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలందరికి విద్యుత్ అందుబాటులో ఉండాలంటే విద్యుత్తు రంగం ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాల్నారు. అనంతరం సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం.హరిబాబు మాట్లాడారు. నాయకులు పి.మహేష్, జి.బాలకృష్ణ, జి.మల్లేశ్వరి, జి.రజిని, సిహెచ్ లక్ష్మీనారాయణ, ఎం.నరసింహారావు, జి.పిచ్చారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని నార్నెపాడులో విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలేసి నివాలులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడారు. నాయకులు కె.ప్రభాకర్, ఎం.నాగేశ్వరరావు, డి.అప్పారావు, ఐ.పెద్దిరెడ్డి, ఎన్.నాగేశ్వరరావు, ఐ.సాంబశివరావు, పి.ప్రకాశరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

విద్యుత్ ఉద్యమంలో అశువులు బాసిన అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ సంస్కరణ, స్మార్ట్ మీటర్ల బిగింపు, విద్యుత్ చార్జీల పెంపుకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. అమరావతిలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలోలో బుధవారం విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. అమరుల చిత్రపటాలకు వి.రాధాకృష్ణ పూల మాలలేసి నివాళులర్పించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడారు.

ముక్త్యాల రాజా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కెసిపి సిబ్బంది

ఘనంగా ముక్త్యాల రాజా 52వ వర్ధంతి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ముక్త్యాలరాజా 52 వ వర్ధంతిని స్థానిక పార్క్ సెంటర్‌లో కెసిపి సిమెంట్ ఫ్యాక్టరి ఉద్యోగుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ముక్త్యాల రాజా విగ్రహానికి కెసిపి సీనియర్ జనరల్ మేనేజర్ వి.వెంకటరమణ పూలమాలలేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి మూలపురుషుడు ముక్త్యాల రాజా అని కొనియాడారు. ఆనాడు బంజరు భూములుగా ఉన్న పొలాలు నేడు సిరులు పండిచే భూములుగా మార టానికి ఆయన చేసిన విశేష కృషే కారణమన్నారు. సర్ ఆర్థర్ కాటన్ చెప్పినట్లు నీరు ద్రవ రూపంలో ఉన్న బంగారమనే సూక్తిని బలంగా నమ్మిన వ్యక్తి ముక్త్యాలరాజా అని చెప్పారు. తన సొంత నిధులను వెచ్చించి ఖోస్లా కమిటీకి సాగర్ డ్యాం ప్లాన్, అడవిలో రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి మార్గం సుగమం చేశా రన్నారు. కార్యక్రమంలో కెసిపి సీనియర్ డీజీఎంలు కె.రామకోటేశ్వరావు, కె.ఆనందరెడ్డి, హెచ్ఆర్ హెడ్ జి.శ్రీనివాసరావు, వెల్ఫేర్ ఆఫీసర్ సిహెచ్ శ్రీనివాసరావు, సిఐటియు ప్రెసిడెంట్ వి.వెంకట్రావు, సెక్రెటరీ బి.మహేష్, ఐఎన్‌టియుసి ప్రెసిడెంట్ ఓ.శివయ్య, యూనియన్ జనరల్ సెక్రటరీ జిఎల్ నారాయణ పాల్గొన్నారు.

రంగురాళ్ల కోసం వెతికితే చర్యలు

ప్రజాశక్తి - నకరికల్లు

ప్రభుత్వ భూముల్లో ఎవరైనా రంగురాళ్లు, వజ్రాల కోసమని వెతుకులాడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సిహెచ్.సురేష్ హెచ్చరించారు. త్రిపురాపురం కొండ పరిసర ప్రాంతాలను బుధవారం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ రంగురాళ్లపై వాట్సాప్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇతర సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను చూసి మోసపోయి సుదూర ప్రాంతాల నుండి తండోపతండాలుగా జనాలు వస్తున్నారని, ఇక్కడ రంగురాళ్లు దొరుకుతున్నాయనే పుకార్లను నమ్మవద్దని కోరారు. ఇలా రావొద్దని గతంలోనే చెప్పామని, ఫ్లెక్సీలనూ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.

కరాటేలో 'మోడ్రన్' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

గాజువాకలో గత ఆదివారం నిర్వహించిన కరాటే పోటీల్లో చిలకలూరిపేటలోని మోడరన్ స్టెల్లార్ పాఠశాల 9వ తరగతి విద్యార్థి ధనుకోటి.జశ్వంత్ కటా, టీమ్ కటా విభాగాల్లో ప్రథమ స్థానం సాధించినట్లు మోడ్రన్ విద్యాసంస్థల ఛైర్మన్ సిహెచ్ మహేష్ బుధవారం తెలిపారు. జశ్వంత్‌ను ఛైర్మన్‌తోపాటు ప్రిన్సిపాల్ డి.ఫణికుమార్, కరాటే శిక్షకులు బి.రాజ, ఉపాధ్యాయులు అభినందించారు.

కౌల్దార్లకు మేలు చేసేలా కొత్త చట్టం తేవాలి

- సమస్యలపై చర్చించేందుకు 5న విజయవాడలో రాష్ట్ర సదస్సు
- కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు

ప్రజాశక్తి - సత్తెనపల్లి

సమావేశంలో మాట్లాడుతున్న ఎం.హరిబాబు

కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డుల జారీ, ఇతర సమస్యలు పరిష్కారం కోసం నూతన చట్టం చేయాలని కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు డిమాండ్ చేశారు. ఈ అంశాలపై చర్చించేందుకు 5న విజయవాడలో జరిగే కౌలురైతు సంఘం రాష్ట్ర సదస్సుకు కౌల్దార్లంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక పుటుంబాక భవన్లో టి.హనుమంతరావు అధ్యక్షతన బుధవారం జరిగిన కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా కమిటి సమావేశంలో హరిబాబు మాట్లాడారు. సాగులో ఉన్న రైతులందర్నీ ఈ-క్రాప్‌లో నమోదు చేయాలని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20 వేల పెట్టుబడి సహాయాన్ని కౌలురైతులకు ఇవ్వాలని, ఇందుకుగాను ప్రభుత్వం సత్వరమే విధివిధానాలు ప్రకటించాలని కోరారు. కౌలురైతులందరికీ రూ.1.6 లక్షల వరకు రుణాన్ని వ్యక్తిగత హామీ మీదే మంజూరు చేయాలన్నారు. రైతు ఉద్యమం పట్ల బిజెపి ఎంపీ కంగనా రనౌత్ చేసిన అనుచిత వ్యాఖ్యలను సమావేశం తీవ్రంగా ఖండించింది. రైతులకు ఆమె భహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. దీనిపై ప్రధాని మోడీ స్పందించాలని కోరింది. సంఘం జిల్లా కార్యదర్శి వై.రాధాకృష్ణ మాట్లాడుతూ కౌలు గుర్తింపు కార్డు ఉన్నవారందరికీ పంట రుణాలివ్వాలని కోరారు. సమావేశంలో జి.పిచ్చారావు, పి.మహేష్, అమరలింగేశ్వరరావు, లక్ష్మినారాయణ, తాతారావు, ఎం.నరసింహారావు పాల్గొన్నారు.

విద్యుత్ అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామిలకు జిల్లాలో ఘన నివాళి

ప్రజాశక్తి - పెదకాకాని

ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ పోరాట ఫలితంగానే అనేక సంవత్సరాలు ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీలు పెంచలేదని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వై నేతాజీ అన్నారు. బుధవారం 2000లో జరిగిన విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా బషీర్ బాగ్ చలో అసెంబ్లీ పోలీస్ కాల్పుల్లో మరణించిన రామకృష్ణ, విష్ణు వర్ధన్, బాలస్వామిలకు పెదకాకాని సిపిఎం కార్యాలయంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతు గత ఐదేళ్లుగా విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేస్తున్నారన్నారు. విద్యుత్ చార్జీలు పెంచమని ఎన్నికలలో హామీ ఇచ్చిన టిడిపి మాట తప్పిందని, స్మార్ట్ మీటర్లు అమర్చే ప్రయత్నాలు మానుకోవాలని లేకుంటే ఉద్యమిస్తామని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం నాయకులు నన్నపనేని శివాజి, బి సాంబయ్య, బి బాబురావు ఉన్నారు.

పెదకాకానిలో మాట్లాడుతున్న వై నేతాజీ

ప్రజాశక్తి-తాడేపల్లి

విద్యుత్ సంస్కరణల పేరుతో స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు దొంగదొబ్బ తీయాలని చూస్తుందని సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ బుధవారం సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల బిగింపును ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి వ్యతిరేకించిన సంగతిని గుర్తు చేశారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ఆదేశానుసారం రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం మీటర్ల బిగింపుకు ఉపక్రమించడం ప్రజలు హర్షించరని తెలిపారు. మీటర్ల బిగింపును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ ఉద్యమం చంద్రబాబు అధికారం దిగిపోవడానికి కారణమైందని గుర్తుచేశారు. ప్రజలపై భారాలు వేయబోమని వాగ్దానం చేసి దొంగచాటుగా భారాలు వేయడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గాదె సుబ్బారెడ్డి, నాయకులు వేముల దుర్గారావు, వై.బర్నబస్, ప్రజానాట్య మండలి నాయకులు ఎ.జగన్, డి.దశరథరామిరెడ్డి, ఎల్.సత్యం, ఎస్.దుర్గారావు, బిట్రా రామారావు, గంజి శ్రీనివాసరావు, డి.కోదండరామయ్య, ఎండి బాబ్జీ, కె.నాగరాజు పాల్గొన్నారు.

తాడేపల్లి, ఉండవల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు

సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఉండవల్లి సెంటర్ ఆపార్టీ కార్యాలయంలో బుధవారం విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారుల రాష్ట్ర కన్వీనర్ ఎం.భాస్కరయ్య, సిపిఎం రాజధాని కార్యదర్శి వర్గ సభ్యులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, నాయకులు ఈమని రామారావు, సిహెచ్.సుందరరావు, రాఘవయ్య, రాఘవులు, కె.ఈశ్వరరెడ్డి, బక్కిరెడ్డి, పార్థసారథి, పి.గాంధీ, ఎస్.వెంకటనారాయణ, కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగం అందరికి స్ఫూర్తిదాయకమని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఎంటిఎంసీ పరిధి లోని వడ్డేశ్వరం గ్రామంలో విద్యుత్ పోరాట అమర వీరుల సంస్మరణ కార్యక్రమం జరిగింది. ముందుగా అమర వీరుల చిత్రపటానికి సిపిఎం వడ్డేశ్వరం గ్రామ సీనియర్ నాయకులు ఎస్ కే పాప సాహెబ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ప్రజలపై విపరీతంగా విద్యుత్ భారాలు వేశారని అన్నారు. వామపక్ష పార్టీలు ప్రజలపై వేసిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని చేసిన పోరాటంలో ముగ్గురు అమరులయ్యారని ఆయన అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చట్ట సంస్కరణలు చేపట్టి ప్రజలపై అధిక విద్యుత్ బారాలు వేశారని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం వడ్డేశ్వరం గ్రామ శాఖ కార్యదర్శి గుడిసె శ్రీనివాసరావు, సయ్యద్ భాష తదితరులు పాల్గొన్నారు.

వడ్డేశ్వరంలో మాట్లాడుతున్న డి వెంకటరెడ్డి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా బషీర్ బాగ్ చలో అసెంబ్లీ పోలీస్ కాల్పుల్లో మరణించిన రామకృష్ణ, విష్ణు వర్ధన్, బాలస్వామిలకు సిపిఎం తెనాలి ఏరియా కమిటి నివాళి అర్పించింది. చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సంస్మరణ సభకు పార్టి సీనియర్ నాయకుడు ములకా శివ సాంబిరెడ్డి అధ్యక్షత వహించారు.సిపిఎం డివిజన్ కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ మాట్లాడుతూ ఆనాడు విద్యుత్ సంస్కరణల పేరుతో చార్జీలు పెంచటాన్ని అలాగే విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రంలో జరిగిన ఉద్యమాలను గుర్తుచేశారు. చలో అసెంబ్లీ ముట్టడిలో పోలీసుల కంచెను శాతం లెక్కచేయకుండా వేలాదిమంది వామపక్షాల కార్యకర్తలు ముందుకు సాగారని పేర్కొన్నారు. నీటి ఫిరంగులు, బాష్ప వాయువులు, రబ్బరు తూటాలు ప్రయోగించిన వాటిని లెక్కచేయకుండా పోరాటం కొనసాగించారన్నారు. పోలీసులను లెక్కచేయకుండా ముందుకు సాగిన ముగ్గురు కార్యకర్తలు ఆఖరికి వారు జరిపిన కాల్పుల్లో వీర మరణం పొందారని చెప్పారు. ఆ పోరాటం అప్పటి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపిందని అన్నారు. అందుకు పర్యవసానం తరువాత వచ్చిన ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచటానికి సాహసం చేయలేక పోయాయన్నారు. అమరవీరులు స్ఫూర్తితో పోరాటాలు చేసి ప్రజలపై భారాలు పడకుండా చేయటమే వారికి మనమిచ్చే నివాళులని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు జి వెంకట్ సుబ్బయ్య కె రవికుమార్, ఎస్ సుబ్రమన్యం, పద్మ, కళావతి, కె దుర్గ, గౌజియా, సునీత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో మాట్లాడుతున్న కె బాబు ప్రసాద్

పెదనందిపాడులో

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

విద్యుత్ అమరులకు పెదనందిపాడులో సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. స్థానిక తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సభలో తొలుత అమరుల చిత్ర పటానికి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దేవరకొండ శ్రీనివాసరావు, పార్టీ మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగష్టు 28న విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా కాంగ్రెస్, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపు నివ్వడం జరిగిందన్నారు. ఆనాడు ప్రదర్శనకు అనుమతి నిచ్చిన తెలుగుదేశం పాశవికంగా లాఠీ చార్జి జరపడం, విషవాయువులు ప్రయోగించడం, నీటి ఫిరంగులతో దాడి చేయడం జరిగిందన్నారు. ఆ రోజు బషీర్ బాగ్ కూడలిలో పోలీసులు జరిపిన కాల్పులలో రామకృష్ణ, విష్ణు వర్ధన్ రెడ్డి, బాలస్వామి తుపాకి తూటాలకు బలయ్యారన్నారు. ఆ పోరాట ఫలితమే విద్యుత్ చార్జీలు పెంచేందుకు ప్రభుత్వాలు వెనకడుగు వేశాయన్నారు. ఆ స్ఫూర్తితో విద్యుత్ ఛార్జీలు తగ్గించేవరకూ పోరాడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చుక్కా యానాదులు, ఫణిదపు భువనేశ్వరి, షేక్ షమి, ముద్దన వెంకటేశ్వర్లు, కొర్రపాటి లక్ష్మి, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం మండల కేంద్రంలో విద్యుత్ పోరాటంలో మరణించిన రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి చిత్రపటాలకు ఫిరంగిపురం గ్రామపంచాయతీ వర్కర్స్ నవాళు లర్పించారు. కార్యక్రమంలో శ్రావణ్, ఇబ్రహీం, బాలయ్య, సిహెచ్ రామారావు , వెంకటేశ్వరమ్మ సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

పొనుగుపాడు గ్రామం లో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో బషీరాబాగ్ విద్యుత్ పోరాట అమర వీరులు చిత్రపటాలకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి పూల మాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గుంటుపల్లి వెంకటేశ్వరరావు, క్రోసూరి కోటేశ్వం రావు, షేక్ ఖాజా మస్తాన్ వలి, నతానియేల్ నివాళు లర్పించారు.

ఫిరంగిపురంలో

పొనుగుపాడులో

అంగన్వాడీలతో మాట్లాడుతున్న వై నేతాజీ

17న గుంటూరులో అంగన్వాడీల ధర్నా

ప్రజాశక్తి - పెదకాకాని

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ 17న గుంటూరు పి.డి ఆఫీస్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో జిల్లాలో ఉన్న అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ పిలుపిచ్చారు. బుధవారం పెదకాకాని మండలం లోని కొప్పురావూరు హైస్కూల్ వద్ద అంగన్వాడీ వర్కర్స్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నేతాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, బాత్రూములు లేని సెంటర్లలో బాత్రూములు నిర్మించాలని, పెరిగిన ధరలకు అనుకూలంగా గ్యాస్ ఇతర సామాగ్రి రేట్లు పెంచాలని కోరారు. గతంలో 42 రోజులు సమ్మె చేసిన సందర్భంగా గత ప్రభుత్వం మినిట్స్ నమోదు చేసిందని దానిని జిఓ రూపంలో ఇవ్వాలని కనీస వేతనం ఇవ్వాలని అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు మానుకోవాలని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ సెక్టర్ కార్యదర్శి కే రాజలక్ష్మి, ప్రసన్న కుమారి, శ్రీలక్ష్మి, సిఐటియు నాయకులు నన్నపనేని శివాజీ తదితరులు పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న మహిళలు, నాయకులు

కలకత్తా ఘనటపై వెంకటాద్రిపేటలో నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారాన్ని ఖండిస్తూ స్థానిక వెంకటాద్రి పేటలో ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో క్యాండిల్స్ ర్యాలీ నిర్వహించారు. ఐద్వా నగర కార్యదర్శి ఎ.కళ్యాణి మాట్లాడుతూ ప్రజలకు వైద్యసేవలు అందించే డాక్టర్‌పై అఘాయిత్యానికి పాల్పడిన నిందితు లను కఠినంగా శిక్షించాలన్నారు. ప్రతినిత్యం ఇంటా, బయటా మహిళలపై పెరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. మహిళా రక్షణ చట్టాలు ఉన్నా వాటిని పటిష్టంగా అమలు చేయట్లేదని విమర్శించారు. సిఐటియు నాయకులు టి.రాధ మాట్లాడుతూ యువత ఎక్కువగా మద్యం, మత్తుపదార్థాలకు బానిసలై మహిళలపై దాడులకు, వేధింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. మద్యం, మత్తుపదార్థాలను నియంత్రించాలని కోరారు. కార్యక్రమంలో రోజమ్మ, నాగరాజుకుమారి, మరియమ్మ, నాగేశ్వరి, దీనమ్మ పాల్గొన్నారు.

సైజు చిన్న.. ప్రయోజనం మిన్న..

చైనా వస్తువులపై ప్రజల్లో మోజు

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రపంచంలో ఆర్థిక రంగంలో శరవేగంగా దూసుకు పోతున్న చైనా తయారు చేసే వస్తువుల పట్ల భారతదేశ ప్రజలు మక్కువ చూపుతున్నారు. అందులో భాగంగా చైనా తయారు చేసిన పిచ్చి కంప, ముళ్ల కంప నరకడానికి ఉపయోగించే చిన్నపాటి గొడ్డలి, రంపం లాంటి వస్తువులు తాడేపల్లిలో హల్‌చల్ చేస్తున్నాయి. గతంలో కంపను నరకడానికి సుమారు కిలో బరువు గల గొడ్డలి, దానికి మరో పావు కిలో బరువు గల కర్ర, రెండు కిలోల బరువు గల కత్తి లాంటి వస్తువును ఉపయోగించేవారు. ప్రస్తుతం ఇండియా మార్కెట్లోకి వచ్చిన చైనా గొడ్డలి, కొడవలి, రంపం లాంటి వస్తువులు కేవలం వంద గ్రాముల బరువుతోనే చేతిలో అలవోకగా అటుఇటు తిరుగుతున్నాయి. పనికి కూడా సులభతరంగా ఉంటుందని వీటిని ఉపయోగించే కార్మికులు చెబుతున్నారు. సంజీవయ్యనగర్‌లో ఓ ఇంటి ముందు 20 అడుగులు పైగా పెరిగి ఇబ్బందికరంగా ఉన్న ఓ భారీ వృక్షాన్ని పది నిముషాల్లో చిన్నపాటి చైనా వస్తువులతో నేలమట్టం చేశారు.

పంటరుణాలు దక్కక కౌలురైతుల అగచాట్లు

- వేలల్లో కౌల్దార్లు.. వందల్లోనే గుర్తింపు కార్డులు
- పంట రుణాలకు బ్యాంకుల మోకాలడ్డు
- అధికవడ్డీ అయినా వడ్డీవ్యాపారులపై ఆధారం
- పట్టించుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి - చిలకలూరిపట

ఆరుగాలం కష్టపడే రైతుకు ప్రభుత్వం ఎప్పుడూ మొండిచేయి చూపుతుంది. సదుపాయాలను కల్పనలో అరకొరగా చేసి చేతులు దులుపుకుంటుంది. సొంతభూమి ఉన్నవారికే కొసరికొసరి ఇస్తుంది. మరి భూమిని కౌలుకు తీసుకున్న కౌలుదార్ల పరిస్థితి దేవుడెరుగు. పంటసాగుకు కౌలుదార్లు అగచాట్లు పడాల్సిన పరిస్థితి నెలకుంటోంది. పట్టణ, నియోజకవర్గ స్థాయిలో 70 శాతం కౌలుదారులు ఉన్నారు. అందులో మండల స్థాయిలో ఆరు నుండి ఎనిమిదివేల మంది ఉన్నారు. వ్యవసాయ కూలిలు సుమారుగా 43 వేల మంది ఉంటారు. గతఏడాది కౌలుకార్డులు సుమారు 2,430 మందికి ఇచ్చారు. ఈ సంవత్సరం ప్రస్తుతానికి 1,800 వందల కార్డిలిచ్చారు. మండల స్థాయిలో పొగాకు, మిర్చి, పత్తి లాంటి ఖరీదైన ఖర్చులతో కూడిన వాణిజ్య పంటలనే దాదాపు పండిస్తారు. కౌలు రైతులు కాబట్టి స రైన ఆర్థిక వనరులు ఉండవు. కాబట్టి ఈ కౌలు రైతులలో 85 శాతం మంది వడ్డీలపైనే ఆధార పడి పండిస్తున్నారు. అలాంటి వీరికి కౌలుకార్డులు ఉపయోగకరంగా ఉంటాయి. అయితే ఈ కార్డులు అనేక సమస్యలతో ముడిపడి ఉన్నాయి. భూయజమాని అనుమతి పత్రం లేకుంటే కౌలుదార్లకు బ్యాంకు రుణాలు ఇవ్వనంటోంది. పైగా గత ప్రభుత్వం ఐదేళ్లగా రైతుఖాతాల్లోకే నగదును జమ చేసేది. దీంతో కౌలురైతులకు నగదు ముట్టక, బ్యాంకు రుణాలు లేక అగచాట్లు పడుతున్నారు. అటు కౌలు రైతు లకు బ్యాంక్ రుణాలు రాక, ప్రభుత్వ లబ్ధి లేక కక్క లేక మింగ లేక ఉన్నట్లు అవుతోంది. మిర్చి పంటకు లక్ష డెబ్బై నుంచి రూ.రెండు లక్షలు దాకా ఎకరాకు ఖర్చులున్నాయి. కౌలు కార్డులుంటే నీటి పారుదల ఉంటే సుమారుగా1.09 లక్షలు, అదే వర్షదారపంట అయితే రూ.80/85వేలు బ్యాంక్ రుణాలు మంజూరు చేస్తారు. అదే పత్తి పంటకు సుమారుగా రూ.70 నుంచి రూ.90 వేలు దాకా ఖర్చులున్నాయి. కౌలు కార్డులుంటే రూ.60/70 వేలు బ్యాంక్ రుణ సౌకర్యం ఉంటుంది. పొగాకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉండదు. ఇతర వాణిజ్య పంటలకు కూడ సుమారుగా రూ.70నుంచి రూ.80 వేలు దాకా ఖర్చు అవుతున్నాయి. కౌలు కార్డులుంటే బ్యాంక్ రుణాలు ఇచ్చే అవకాశం ఉంటుంది. కౌలు కార్డులు లేకున్నా, దానివల్ల ఉపయోగాలు రైతులకు రాకున్నా ఈ కౌలు రైతులు సొమ్ముమొత్తం పూర్తి స్థాయిలో బయట వడ్డీలకు

తీసుకోవాల్సి వస్తోందని కౌలురైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే బ్యాంకు రుణాలిచ్చే అవకాశం ఉంటే వడ్డీలు రూ.25 నుంచి రూ.30వేలు దాకా కట్టే అవసరం ఉండదంటున్నారు. అవన్నీ ఒక ఎత్తైతే ట్రాక్టర్ అద్దెలు, ఎరువుల పురుగు మందుల ధరలు సంవత్సరం, సంవత్సరమూ పెరిగిపోతున్నాయంటున్నారు. ఈ నే పథ్యంలో వ్యవసాయ పెట్టుబడుల కోసం కౌలు రైతులు పడరాని పాట్లు పడుతు మర ల అదే భూ యజమాని దగ్గ ర అధిక వడ్డీకి తెచ్చు కోవటమే,పురు గు మందులు కొట్ల దగ్గర చేతులు కట్టు కోవటమే, వడ్డీల కోసం వ్యాపారుల వద్ద తలలు వంచటమే చేస్తు న్నామంటున్నారు .ఇప్పటికైనా కౌలు రైతులకు కార్డులు మంజూరు చేసి పంటలకు బీమా కల్పించి, బ్యాంకుల్లో వడ్డీ లేని రుణాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

విద్యార్థులకు పుస్తకాలు వితరణ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

నవ చైతన్య వివేక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నోముల వెంకట చలపతిరావు సత్తెనపల్లి సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. బుధవారం చలపతిరావు పుట్టినరోజు సందర్భంగా స్వామి వివేకానందకు సంబంధించిన పలు పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు కొమ్మి శెట్టి సాంబశివరావు, దివ్వెల శ్రీనివాసరావు, నారాయణ నగర సంకీర్తన సభ్యులు మహేశ్వర రెడ్డి, సరస్వతి శిశు మందిర్ ప్రధాన మాతాజీ ధనలక్ష్మి పాల్గొన్నారు.

30న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఈ నెల 30వ తేదీన ఉదయం 11 గంటలకు చిలకలూరిపేట పురపాలక సంఘం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని స్థానిక మున్సిపల్ కౌన్సిల్‌హాల్లో నిర్వహించనున్నట్లు ఛైర్మన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిసారి రివర్స్ టెండర్ వేసే విధానంలో హెచ్చుగా వేసేవారని, అయితే కూటమి ప్రభుత్వంలో మొదటిసారి 0.18శాతం తక్కువగా కొన్ని టెండర్లు, 0.05శాతం తక్కువగా కొన్ని టెండర్లు వేశారని పేర్కొన్నారు. అంతేగాక అన్నా క్యాంటీన్ సెంటర్ల రిపేరు, రిన్యువేషన్ చేయడానికి, కొన్ని వీధుల పేర్లు మార్పు అంశాలను అజెండాలో ఉంచారని తెలిపారు. అజెండాలోని 21 అంశాలపై చర్చ ఉంటుందన్నారు. కావున కౌన్సిలర్లు తప్పక హాజరుకావాలని కోరారు.

ఆర్యవైశ్యులకు ఎనలేని సేవలు : ఆవోపా

ప్రజాశక్తి - మాచర్ల

అవోపా సంస్థను స్థాపించి, తద్వారా ఆర్యవైశ్య సామాజికవర్గానికి కెఆర్.క్రిష్ణయ్యశెట్టి ఎనలేని సేవలు అందించారని ఆవోపా ఎడ్యూకేషన్ ట్రస్టు అధ్యక్షులు జయవరపు వెంకటప్రసాద్ అన్నారు. ఆవోపా వ్యవస్థాపకులు కెఆర్.క్రిష్ణయ్యశెట్టి 40వ వర్ధంతి సందర్భంగా స్థానిక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయవరపు వెంకటప్రసాద్ మాట్లాడుతూ క్రిష్ణయ్యశెట్టి జీవనశైలి ఆదర్శనీయమని కొనియాడారు. ఉన్నత విద్య ద్వారా ఉన్నత ఉద్యోగ బాధ్యతలను నిర్వహించిన ఆయన ఆర్యవైశ్య సామాజికవర్గానికి సేవలు అందించేందుకు ఆవోపాను ఎపి, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో స్థాపించారని వివరించారు. ప్రస్తుతం ఆవోపా ఆర్యవైశ్య పేద విద్యార్థుల చదువుకు ఆర్థికంగా సాయం చేస్తూ పోటీ పరీక్షలకు తగిన శిక్షణను అందిస్తూ ఉన్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యపరంగా అవసరమైన సలహాలను అందిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కలకత్తాలో ట్రైనీ డాక్టరుపై జరిగిన లైంగిక హత్య ఘటనను ఖండించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్రప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.

వివేకానంద జీవితం ఆదర్శనీయం

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

శ్రీరామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జీవితం, సందేశాలపై మాచర్ల ఎస్‌కెబిఆర్ జూనియర్ కళాశాలలో బుధవారం ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు గోవింద రెడ్డి, ఎస్‌కెబిఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.బాలయ్యలు ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం ఆదర్శనీయమన్నారు. ఆయన కలలు కన్న నవభారత నిర్మాణం సాధ్యంకావాలంటే విద్యార్థులు నైతిక, ఆధ్యాత్మిక విలువలను అలవర్చుకోవాలన్నారు. శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలు నుండి మాచర్ల, పరిసరాల ప్రజలకు అనేక సేవా కార్యక్రమలు నిర్వహించారన్నారు. ఆయన ప్రతి స్కూలు, కాలేజీలకు వెళ్లి నైతిక ఆధ్యాత్మిక విలువలపై శిక్షణ ఇస్తున్నారని తెలియజేశారు. మెట్టు గోవిందరెడ్డి

మాట్లాడుతూ స్వామివివేకానంద సూక్తుల ఆదర్శంగా యువతరం చాలా రంగాల్లో ముందుకు నడుస్తోందన్నారు. రాబోయే తరం ముఖ్యంగా విద్యార్థినీ, విద్యార్థులు వివేకానంద భావాలను, రచనలను, సాహిత్యాన్ని చదివి అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు శ్రీరామకృష్ణ సేవసమితి సభ్యులు పాల్గొన్నారు.

'పోలవరం' సుముఖతపై ఎంపి హర్షం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జాతీయ ప్రాజెక్టు ఆంధ్రరాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో చెల్లించాల్సిన బకాయిలతో పాటు అవసరమైన నిధులను సమకూర్చి పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమైన పోలవరం ప్రాజెక్టుకు మేలు చేస్తున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్.పాటిల్‌కు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన ఆవశ్యకతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనేక మార్లు కేంద్ర ప్రభుత్వ పెద్దలకు విన్నవించారన్నారు. కూటమి ఎంపీలు పార్లమెంట్‌లో ఈ ప్రాజెక్టుపై లేవనెత్తారని, ప్రాజెక్టు పూర్తి చేసి రాష్ట్రానికి జలసిరులు కురిపించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని పేర్కొన్నారు.

పారిశుద్ధ్యం పటిష్టం చేయండి : లోక్‌సత్తా

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పారిశుధ్యాన్ని మెరుగుపరిచి, దోమల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ నెంబర్ మాదాసు భానుప్రసాద్ బుధవారం కోరారు. స్థానిక ఎన్‌ఆర్‌టి సెంటర్లో గల తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో విషజ్వరాల సంఖ్య రోజురోజుకు అధికమవుతోందని అనేకమంది ఆస్పత్రి చుట్టూ తిరుగుతున్నాని అన్నారు. మున్సిపల్ అధికారులు పారిశుధ్యాన్ని మెరుగు పరిచి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. మురుగునీరు నిల్వ ఉండే ప్రాంతాలను దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా తాగి పడేసే కొబ్బరి బొండాల్లో ఉండే కొద్దిపాటి నీరు, లేత కొబ్బెర ఉన్న బండాలలో దోమల ఉత్పత్తి అధికంగా ఉంటుందని వివరించారు. టెంకాయలను వాడేసి నాలుగు ముక్కలుగా చేయాలన్నారు. దీనిపై కర్ణాటక రాష్ట్రంలో నిబంధన పటిష్టంగా మలవుతోందన్నారు. ఇక్కడా వ్యాపారస్తులకు అవగాహన కల్పించేలన్నారు. వ్యాపారస్తుల వద్ద గుట్టలుగా పడి ఉండే కొబ్బరి బోండాలను ఏరోజుకారోజు తొలగించే విధానాన్ని అమలు చేయాలన్నారు. దీనివల్ల దోమలు వ్యాప్తిని కొంతమేర అరికట్టవచ్చని పేర్కొన్నారు. ప్రణాళికాబద్ధంగా పట్టణంలో ఫాగింగ్, బ్లీచింగ్ పిచికారి చేయాలన్నారు. ప్రజలు పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎవరికి వారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

టిఏ బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు టిఏ బకాయిలు వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.రమేష్ బాబు డిమాండ్ చేశారు. టిఏ బకాయిలు చెల్లించాలని కోరుతూ ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎంఈఓ కార్యాలయం వద్ద బుధవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ సత్తెనపల్లి ఏరియాలోని మండలాలకు చెందిన 80మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గతనెల 18 నుండి 27తేదీ వరకు తొమ్మిదిరోజుల పాటు టచ్ టూల్ శిక్షణా కార్యక్రమం సత్తెనపల్లిలో నిర్వహించారని, ఇందులో పాల్గొన్న టీచర్లకు టిఏబిల్ ఫారాలు అందజేసినా ఇంతవరకు బకాయిలు చెల్లించలేదని, తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంఈఓ 2 రాఘవేంద్రరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు కె.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరెంట్ స్తంభానికి మరమ్మతు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల పట్టణంలోని 19వ వార్డు బ్రహ్మంగారి గుడి వద్ద ఉన్న ఇనుప కరెంటు స్తంభం గత ఐదు సంవత్సరాలుగా మరమ్మతుకు గురైంది. ఈ విషయం తెలుసుకున్న మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మరమ్మతులకు ఆదేశించారు. దీంతో టిడిపి పట్టణ

అధ్యక్షులు కొమెర దుర్గారావు ఆధ్వర్యంలో మంగళవారం కరెంటు స్తంభం తొలగించి మరమ్మతు చేయించారని 88వ బూత్ కన్వీనర్ భీమవరపు శ్రీనివాసరావు తెలిపారు.

తాడేపల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణలో కొత్త కార్యాలయం

పాత వాహనాలు తరలింపు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పోలీస్‌స్టేషన్ ముందు ఆవరణలో మరో నూతన కార్యాలయం నిర్మించనున్నట్లు సిఐ కల్యాణరాజు, ఎస్ఐ ప్రతాప్ తెలిపారు. ఆ మేరకు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందినట్లు వివరించారు. ఇందుకోసం కొన్ని సంవత్సరాలుగా తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో వివిధ కేసుల్లో నమోదై స్క్రాప్ కింద పడి ఉన్న వివిధ వాహనాలను వేరేచోటుకు తరలిస్తున్నారు. ఇందుకు మాజీ సిఎం ఇంటి సమీపంలో ఉన్న కనకదుర్గ దేవాలయానికి చెందిన స్థలంలో ఈ వాహనాలను తరలిస్తున్నారు. సిఎం, ప్రతిపక్ష నాయకుడు ఇక్కడే నివాసం ఉండటంతో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి డ్యూటీలు నిర్వహించడానికి పోలీసులు తరలివస్తున్నారు. వారికి వసతి కల్పించడం ప్రస్తుతం ఇబ్బందిగా మారింది. ఈ క్రమంలో తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పక్కన ఉన్న సుమారు 20 సెంట్ల స్థలంలో (శిథిలావస్థలో పోలీస్ క్వార్టర్స్‌ను కూల్చివేసి) నూతనంగా భవనాన్ని నిర్మించడానికి పోలీస్ శాఖ సిద్ధమైంది.

నేడు కుంచనపల్లిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

విద్యుత్ స్తంభాలు మార్పు చేయు నిమిత్తం ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మంగళగిరి విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కుంచనపల్లి పోస్ట్ ఆఫీస్ దగ్గర నుండి కేఎల్ యూ కట్ట వరకు గురువారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని ఆయా ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని అక్కల సత్యన్నారాయణ కోరారు.

వీధి వ్యాపారులకు ప్రత్యేక జోన్ల ఏర్పాటుకు చర్యలు

నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా వీధి వ్యాపారులకు ప్రత్యేక జోన్‌ల ఏర్పాటుకు అనువైన స్థలాల గుర్తింపునకు జిఎంసి అడిషనల్ కమిషనర్, సిటీ ప్లానర్, సూపరిండెంట్ ఇంజినీర్ ఆధ్వర్యంలో 3 కమిటీలను ఏర్పాటు చేశామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. కావున వీధి వ్యాపారులు కూడా ఆయా జోన్లకు వెళ్లడానికి సమాయత్తం కావాలని కోరారు. నగరంలో జనాభా, వాహనాల ట్రాఫిక్ పెరుగుతుందని, ప్రధాన రహదారులను విస్తరించినప్పటికీ వీధి వ్యాపారుల ఆక్రమణల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్ మార్జిన్‌లు, ఫుట్ పాత్‌లు ఆక్రమణలకు గురై, వాహనాల రాకపోకలకు, అత్యవసర పరిస్థితుల్లో వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి వస్తుందన్నారు. జిఎంసి పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య సిబ్బంది పలుమార్లు ఆక్రమణదార్లకు సమస్యను తెలియ చేసినప్పటికీ ఏవిధమైన సహకారం లేకుండా యధావిధిగా ఆక్రమణలు చేస్తున్నారన్నారు. సమస్య శాశ్వత పరిష్కారం కోసం స్ట్రీట్ వెండింగ్ పాలసీ అమలుకు నగరంలో రెడ్, అంబర్, గ్రీన్ జోన్ల ఏర్పాటుకు తగిన స్థలాలను గుర్తించడానికి సీనియర్ అధికారులతో కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. జోన్ల ఏర్పాటుకు ముందు వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు అందిస్తామన్నారు. ఆయా జోన్లలోనే క్రయ విక్రయాలు చేసుకునేలా వీధి వ్యాపారులు సహకరించాలని కోరారు. జోన్లు ఏర్పాటు అయ్యేవరకు నగరంలో ప్రధాన రోడ్లపై ట్రాఫిక్‌కు అడ్డుగా ఉన్న వీధి వ్యాపారులకు ముందుగా తెలియజేసి, రోడ్డుమార్జిన్ అతిక్రమించకుండా చూడాలని, వీధి వ్యాపారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి తెలియజేశారు. జిఎంసి సిబ్బంది వీధి వ్యాపారుల పట్ల అనుచితంగా ప్రవర్తించినట్లు తమ దష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రారంభిస్తున్న తహసిల్దార్ ప్రశాంతి తదితరులు

ఇసుక ఆన్లైన్ బుకింగ్ కౌంటర్ ప్రారంభం

ప్రజాశక్తి -పొన్నూరు

ఇసుక అన్లైన్ బుకింగ్ కౌంటర్‌ను బుధవారం పొన్నూరు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశాంతి మాట్లాడుతూ ప్రతీ రోజూ కార్యాలయ పని వేళల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వరకు ఆన్లైన్ బుకింగ్ చేస్తామన్నారు. వినియోగదారులు ఆధార్ కార్డు, డ్రైవర్, బండి వివరాలు (ఆర్.సి బుక్) తప్పక తీసుకు రావాలన్నారు. పై కౌంటర్‌లో ట్రాన్స్పోర్ట్ చార్జీలు కట్టి బుక్ చేసుకున్న వినియోగదానకు ఆన్లైన్ లో స్లాట్ (రోజు, సమయం) కేటాయించ పడుతుందన్నారు.కేటాయించిన స్లాట్ సమయానికి ఇసుక స్టాక్ యార్డ్ వద్ద నేరుగా లోడింగ్ చేస్తారని, ఒక వ్యక్తికి రోజుకు 20 మెట్రిక్ టన్నులు ఇసుక మాత్రమే కేటాయించడం జరుగుతుందన్నారు. స్లాట్ బుకింగ్ లేని వాహనాలు స్టాక్ యార్డ్ లోపలికి అనుమతించరన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పొన్నూరు పట్టణ, మండల టిడిపి అధ్యక్షులు అహ్మద్ ఖాన్, బండ్లమూడి బాబురావు, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు షేక్ కరీముల్లా, టిడిపి నాయకులు ఆకుల సాంబశివరావు, మాదాల వెంకటేశ్వరరావు, ఫైరజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

బాలలందరూ బడిలో ఉండాలి : ఎంఇఒ

ప్రజాశక్తి- తాడికొండ

బాలలందరూ బడిలో ఉండాలని తాడికొండ ఎంఈఓ 2 డి. ప్రభాకర్ రావు అన్నారు. మండలంలోని పొన్నెకల్లు ఎస్‌టి కాలనీలో నిర్వహించిన చైల్డ్ రైట్స్ అడ్వొకేసీ ఫౌండేషన్ - క్రాఫ్ ఆధ్వర్యంలో విద్యా ప్రాముఖ్యతపై సమావేశంలో ఆయన ప్రసంగించారు. బాలలందరూ బడిలో ఉండే విధంగా తల్లితండ్రులు చర్యలు చేపట్టాలని, చదువు వల్లనే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని పేర్కొన్నారు. నేటి సమాజంలో బాలలు చిన్న వయసులో మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, వాటి నుండి బాలలను కాపాడవలసిన బాధ్యత అందరం తీసుకోవాలని సూచించారు.బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, ఎవరైనా బాల్య వివాహం చేయాలని చూస్తే చైల్డ్ హెల్ప్ లైనుకు 1098, డైల్ 100, 112 తెలియజేయాలని కోరారు. క్రాఫ్ జిల్లా కో-ఆర్డినేటర్ జి. వెంకట్ మాట్లాడుతూ గ్రామంలో కుటుంబ ఆర్థిక పరిస్థితి వలన నాలుగు, ఐదు సంవత్సరాల నుండి బడికి దూరంగా ఉన్న 10 మంది బాలలను గుర్తించి ఓపెన్స్ స్కూల్స్ ద్వారా ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్మీడియట్ లో జాయిన్ చేసినట్లు తెలిపారు. సమావేశంలో కె. బుజ్జి బాబు, సిహెచ్. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మొక్కలు నాటిస్తున్న ఎన్‌సిసి అధికారులు

ఎన్‌సిసి ఆధ్వర్యంలో మొక్కలు నాటిన విద్యార్థులు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక మారిస్ పేట నల్లమోతు చెంచు రామానాయుడు పురపాలక ఉన్నత పాఠశాలలో బుధవారం 'ఏక్ పేడ్ మా కే నామ్' పేరిట మొక్కలునాటే కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రతి పాఠశాలలో విద్యార్థుల చేత మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయని పివి సుధారాణి తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారులు సార్జెంట్ దీపక్ రాజపుత్ కార్పోరల్, ఆక్యుజం చౌబా ముఖ్య అతిథులుగా పాఠశాలలో మొక్కలను నాటించారు. అనంతరం రాజ్పుత్ మాట్లాడుతూ పర్యావరణం పట్ల ప్రతివిద్యార్థి శ్రద్ధ వహించాలని, మొక్కలు నాటడంతోపాటు, నీరు పోసి వాటిని బ్రతికించాలని పిలుపునిచ్చారు.

భూ సమస్యలపై 3 నుండి రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి - పెదనందిపాడు

గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలన్న ప్రాథమిక లక్ష్యంతో రెవెన్యూ సదస్సులు సెప్టెంబర్ 3 నుండి 13 వరకు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని పెదనందిపాడు మండల తహశీల్దార్ పి శంకర్ బాబు తెలియజేశారు. బుధవారం పెదనందిపాడు లోని వారి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు సంబంధిత శాఖలకు చెందిన అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి త్వరితగతిన వాటిని పరిష్కరిస్తారని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార పోర్టల్‌లో ఆర్టీజీఎస్ రూపొందించిన ప్రత్యేక విండోలో అన్ని పిటిషన్లు ఆన్ లైన్ లో నమోదు చేయ బడతాయని తెలిపారు. మండలంలో ఏ గ్రామాలలో ఏ రోజు రెవెన్యూ సదస్సులో నిర్వహిస్తారన్న షెడ్యూల్‌ను విడుదల చేశారు.

మంత్రి కందుల దుర్గేష్‌తో చర్చలు జరుపుతున్న దర్శకులు దిలీప్ రాజా, శ్రీనివాస్ యాదవ్

హామీల అమలుపై మంత్రితో సమీక్ష

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : ఎపిలో సినిపరిశ్రమ అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌తో సమీక్ష జరపడానికి అంగీకరించినట్లుగా 'మా ఏపి' వ్యవస్థాపకులు, సిని దర్శకులు దిలీప్ రాజా తెలిపారు. అమరావతి సచివాలయంలో దర్శకుడు అచ్చన శ్రీనివాస్ యాదవ్‌తో కలసి బుధవారం సినిమాటోగ్రఫి మంత్రితో చర్చలు జరిపిన వివరాలను స్థానిక పెదరావూరు స్టూడియోలో వివరించారు. ఎపి లో చిత్ర నిర్మాణాలు జరుపుకునేవిధంగా లోకేషన్లు ఉచితంగా ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖతతో ఉన్నట్లు దిలీప్ రాజా తెలియజేసారు. ఎపిలో స్టూడియోలు నిర్మాణం, సిని కార్మికులకు ఇళ్ల స్థలాలు, చిత్ర నిర్మాణాలకు సబ్సిడి పెంపు దల తదితర అంశాలను ముఖ్యమంత్రితో సినిమాటోగ్రఫీ మంత్రి సమీక్ష నిర్వహించనున్నారని తెలిపారు. చిత్ర పరిశ్రమ అభివద్ధిపై సినిరంగ ప్రము ఖులతో జరిగే తదుపరి సమావేశానికి మా-ఏపికి ఆహ్వానం అందుతుందని తెలిపారు. మంత్రితో జరిగిన సమావేశంలో ఇంటూరి విజయభాస్కర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైఎస్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వైసిపి తాడేపల్లి పట్టణ ఎస్‌సి సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 108, ఆరోగ్య శ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ లాంటి పథకాలను తీసుకొచ్చిన మాజీ సిఎం రాజశేఖరరెడ్డి రచ్చబండకు వెళ్తూ హెలికాప్టర్ ప్రమాదంలో మృతిచెందిన విషయాన్ని గుర్తు చేశారు. వచ్చే నెల 2న జరిగే వైఎస్ వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.వికాస్ పాల్గొన్నారు.

రిలే దీక్ష చేస్తున్న ఎఐఎస్ఎఫ్ నాయకులు

పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలి : ఎఐఎస్ఎఫ్

ప్రజాశక్తి-గుంటూరు

సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట రిలే నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్‌బాబు మాట్లాడుతూ హాస్టల్స్‌లో చదివే ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు గత ఏడు సంవత్సరాల నుండి ట్రంకు పెట్టెలు, దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు పూర్తి స్థాయిలో ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని విమర్శించారు. 2023 నవంబర్ నుండి మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయలేదని, దీంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందట్లేదన్నారు.అనేక హాస్టల్స్ అద్దె భవనాల్లో ఉంటున్నాయని, చాలీ చాలని వసతులతో ఇబ్బంది పడుతున్నారన్నారు. జిల్లా కార్యదర్శి నాసర్‌జీ మాట్లాడుతూ హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలని, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న దాదాపు రూ.10 కోట్లు మెస్; కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, ఖాళీ వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రిలే దీక్షలకు సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, యూత్‌కాంగ్రెస్ నాయకులు నూనె పవన్‌తేజ, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎ.అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి నగరంలోని నిడమర్రు రోడ్డులో మాజీ సైనికుల సంక్షేమ పథకాల అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి గుణషీల హాజరయ్యారు. కార్యక్రమానికి మంగళగిరి మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ సంఘం (వెట్రన్స్) అధ్యక్షులు శంకర్ రెడ్డి అధ్యక్షత వహించారు.మంగళగిరి మాజీ సైనికులకు ప్రభుత్వ పథకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయా పథకాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని గుణశీల అన్నారు. సైనిక వెల్ఫేర్ పెన్షన్‌పై చర్చించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కే గోవిందరావు, గౌరవ సలహాదారులు ఈ ఎస్ ఆర్ కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు సిహెచ్ సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి జై రవిబాబు, మీడియా ఇంచార్జీ షేక్ అమాన్, టెక్నికల్ ఇంచార్జ్ ఎం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కేరళ వరద బాధితులకు అవగాహన విరాళం

ప్రజాశక్తి-గుంటూరు

కేరళ వరద బాధితుల కోసం అవగాహన సంస్థ సభ్యుడు అడుసుమల్లి శివకుమార్ రూ.5వేలు విరాళంగా అందచేశారు.ఈ మేరకు అవగాహన కార్యదర్శి కొండాశివరామిరెడ్డి బుధవారం విరాళాన్ని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావుకు అందచేశారు. వరద బీభత్సంలో అతలాకుతలమైన కేరళవాసులను ఆదుకోవటానికి తెలుగు ప్రజలు మానవతా ధృక్పదంతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా అడుసుమల్లి శివకుమార్‌ను అవగాహన సభ్యులు అభినందించారు.

ఆర్‌విఆర్ అధ్యాపకురాలికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ టి.సునీతకు ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. సునీత 'డిజైన్ అండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ మల్టీబాండ్ మైక్రో స్ట్రిప్ పాచ్ యాంటెనాస్ యూజింగ్ గ్రౌండ్ మోడిఫికేషన్ టెక్నిక్స్ ఫర్ వైర్‌లెస్ అప్లికేషన్స్' అనే అంశంపై ఏఎన్‌యు ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.నాగకిషోర్ పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో పిహెచ్‌డి స్టాఫ్ 147 మంది ఉన్నారని, పరిశోధనలను కళాశాల ప్రోత్సహిస్తుందని కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. సునీతకు సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

డాక్టరేట్ పట్టా అందుకుంటున్న నాగలక్ష్మి

విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకురాలికి పీహెచ్‌డీ

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ బయోటెక్, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ అన్నం నాగలక్ష్మికి తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందజేసిందని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. నాగలక్ష్మి 'స్క్రీనింగ్ అండ్ ఎవల్యూషన్ ఆఫ్ బయోయాక్టివ్ మెటబోలైట్స్ ఫ్రమ్ కుర్కుమ లోంగ అండ్ టినోస్పోర కార్డిఫోలియో అగెనెస్ట్ పల్మనరీ ఫిబ్రోసిస్ ఇన్ మైస్' అనే అంశంపై పరిశోధన చేశారన్నారు. ఆమెకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని బయోటెక్నాలజీ డిపార్ట్‌మెంట్ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్.కపానిధి గైడ్‌గా వ్యవహరించారన్నారు. డాక్టరేట్ పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ అన్నం నాగలక్ష్మిని వీసీ, డీన్‌లు, అధ్యాపకులు అభినందించారు.

మాట్లాడుతున్న చాంద్‌భాషా

12వ వేతన సవరణ కమిషన్‌ను నియమించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ఉద్యోగులకు 12వ వేతన సవరణ కమిషన్‌ను వెంటనే నియమించాలని ఆంధ్రప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా కోరారు. బుధవారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో చాంద్‌బాషా మాట్లాడుతూ 11వ వేతన సవరణ ముగిసి ఇప్పటికీ 14 నెలలు గడచినా 12వ వేతన సవరణ కమిషన్‌ను ఏర్పాటు చేయకపోవటం సరికాదన్నారు. ప్రభుత్వం వేతన సవరణ కమిటీని నియమించలేని పక్షంలో 29శాతం మధ్యంతర భతి మంజూరు చేస్తూ ప్రకటన చేయాలని కోరారు. ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగులు 14 నెలలు నష్టపోయారనీ, నష్టపోయిన కాలం తిరిగి రాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 12వ వేతన సవరణ కమిటీ రిటైర్డ్ హైకోర్టు జడ్జితో నియమించాలన్నారు. సమావేశంలో జిల్లా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కరీముల్లా షాఖాదరి, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, పెద రత్తయ్య, ఫిరంగిపురం తాలూక యూనిట్ అధ్యక్షులు రాజబాబు, తాడికొండ తాలూకా అధ్యక్షులు సుబ్బారావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఇఒ

పిఎంశ్రీ పాఠశాలలపై డిఇఒ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక పాతబస్టాండ్ వద్ద ఉన్న జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సమావేశ మందిరంలో బుధవారం పిఎంశ్రీ పాఠశాలల సమీక్షా సమావేశం జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ అధ్యక్షతన నిర్వహించారు. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.విజయలక్ష్మి పిఎంశ్రీ పాఠశాలలకు ఇప్పటి వరకూ కేటాయించిన నిధుల గురించి వివరించారు. ఎస్ఎంసి చైర్మన్, సర్పంచ్‌లు తమ పరిధిలోని పిఎంశ్రీ పాఠశాలలను తరచూ సందర్శించి పాఠశాలల అభివృద్ధికి తగు సూచనలు ఇవ్వాలని డిఇఒ కోరారు. కార్యక్రమంలో ఉపవిద్యాశాఖ అధికారి పి.వెంకటేశ్వరరావు, పిఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచ్‌లు, ఎస్ఎంఎసి చైర్మన్‌లు, డిసిఇబి సెక్రెటరీ తిరుమలేష్, ఉర్దూ డిఐ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పాటించాలి

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని పరిశ్రమలలో ప్రమాదాలు నివారించేందుకు నిర్దేశిత భద్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగ లక్ష్మీ పరిశ్రమల యాజమాన్యాలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ నాగలక్ష్మి జిల్లాలోని ప్రమాదకర కేటగిరిలోని పరిశ్రమలలో భద్రత ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రమాదకర కేటగిరిలో ఉన్న 22 పరిశ్రమలలో జిల్లా స్థాయి కమిటీ నిర్వహించిన సేఫ్టీ ఆడిట్‌లో బాయిలర్స్, పీసీబీ, విద్యుత్, ఫ్యాక్టరీస్, అగ్నిమాపక శాఖ అధికారులు గుర్తించిన అంశాలను, పరిశ్రమల యాజమాన్యాలకు అందించిన ఇతర సూచనలను కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలోని ప్రమాదకర కేటగిరిలోని పరిశ్రమలు పాటిస్తున్న భద్రత చర్యలను యాజమాన్యాలు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల ప్రమాదకర కేటగిరి పరిశ్రమలలో జరుగుతున్న ప్రమాద సంఘటన నేపథ్యంలో జిల్లాలోని పరిశ్రమలలో కార్మికుల రక్షణకు సంబంధించి భద్రత ఏర్పాట్లు పరిశీలించటం జరుగుతుందన్నారు. ప్రమాదకర రసాయనాలు, గ్యాస్‌లు వినియోగించే పరిశ్రమలు సంబంధిత యంత్రాల నిర్వహణను నిరంతరం తనిఖీలు చేయాలన్నారు. ప్రమాదాల నివారణకు నిర్దేశించిన ఎస్‌ఓపీ ప్రకారం అన్ని ముందస్తు జాగత్తలు, ఏర్పాట్లు చేసి సంబంధిత శాఖల నుంచి నిరభ్యంతర అనుమతులు పొందాలన్నారు. ప్రమాదకర కేటగిరిలోని పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు తప్పనిసరిగా పూర్తి స్థాయిలో వ్యక్తిగత భద్రత కిట్లు అందించాలన్నారు. ప్రమాద ఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగేలా మాక్ డ్రిల్స్, సేఫ్టీ సమావేశాలు తరుచు నిర్వహించాలన్నారు. పరిశ్రమలలో అంతర్గతంగా సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి భద్రత చర్యలను పర్యవేక్షించాలన్నారు. కార్మికులలో సేఫ్టీ కల్చర్ అలవర్చుకునేలా ప్రోత్సహించాలన్నారు. పరిశ్రమలలో భద్రత పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలన్నారు. దీర్ఘకాలంగా వినియోగిస్తున్న యంత్రాల సామర్థ్యాన్ని తనిఖీలు నిర్వహించటంతో పాటు నూతన యంత్రాలలో పాటించాల్సిన భద్రత చర్యలపై కార్మికులకు శిక్షణ అందించాలన్నారు. యంత్రాలలో లీకేజీలు, లోపాలు ప్రాథమిక స్థాయిలో గుర్తించిన వెంటనే భారీ స్థాయి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా పూర్తి స్థాయిలో దానిని సరిచేసి సమస్య పరిష్కరించాలన్నారు. జిల్లా స్థాయి కమిటీ పరిశ్రమలలో నిర్వహించిన సేఫ్టీ ఆడిట్‌లో గుర్తించిన అంశాలపై జారీ చేసిన నోటీసుల ప్రకారం యాజమాన్యలు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలలో ఎలాంటి అవాంతర పరిస్థితులు ఏర్పడినపుడు కార్మికులు అప్రమత్తమయ్యేందుకు అలారం వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. భద్రత ప్రమాణాలను, ముందస్తు భద్రత చర్యలను పాటిస్తూ ప్రమాదరహిత వాతావరణంలో యాజమాన్యలు పరిశ్రమల కార్యకలాపాలు కొనసాగిస్తూ జిల్లా యంత్రాంగానికి సహకారం అందించాలన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు ఆర్. వెంకటరావు, అడిషనల్ ఎస్పీ రమణమూర్తి, ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ ఎం శ్రీనివాసులు, పీసీబీ ఈఈ సుధా, జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎంవీ శివకుమార్‌రెడ్డి, జిఎంసి, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పర్వతారోహకురాలు అన్నపూర్ణకు ఎంబివికె ఆధ్వర్యంలో ఘన సన్మానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

యూరప్ లోని ఎత్తైన ఎల్స్ పర్వతాన్ని అధిరోహించి భారతదేశానికి, ప్రత్యేకించి మన ఎపికి ఎనలేని పేరు తెచ్చిన పర్వతారోహకురాలు బండారు అన్నపూర్ణ అని వక్తలు కొనియాడారు. బుధవారం విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో బాలోత్సవభవన్లో అన్నపూర్ణకు ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ఎం.బి.వి.కె మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కె.స్వరూపరాణి అధ్యక్షత సభలో క్లైంబర్ అన్నపూర్ణ పర్వతారోహణలో తనకు ఎదురైన అనుభవాన్ని పంచుకున్నారు. విజయపు నిచ్చెన ఎప్పుడూ పైకే వుంటుంది. తమ ప్రయత్నాలను ఏనాడూ విడవకూడదనే అంశాన్ని తన మదిలో ఎప్పుడూ గుర్తుకు పెట్టుకుంటానని అన్నారు. 2వ తరగతినుండే స్కూలుకు నడక ద్వారానే వెళ్ళేదాన్నని అన్నారు. 2015 లో విపిబి స్కూల్లో ఉద్యోగం చేసే సమయంలోనే తనతోటి ఉపాధ్యాయులు మిత్రులు ప్రోత్సాహంతో ఎదో ఒకటి సాధించాలనే కోరికతోనే, భర్త ప్రోత్సాహంతో మంగళగిరి పానకాలస్వామి కొండను రోజుకు రెండుసార్లు ఎక్కి దిగిడం పట్టునిచ్చిందన్నారు. విజయవాడ ఎడ్వంచర్ క్లబ్ ద్వారా ట్రెక్కింగ్ వెళ్ళేదాన్నన్నారు. ఈ అనుభవం ద్వారా 18,510 అడుగులు ఎత్తులో వున్న ఎల్ఎస్ అధిరోహణను పెద్ద సవాల్ గా తీసుకున్నానని తెలిపారు.స్వరూపరాణి మాట్లాడుతు పెదవి విరుపులు, అవమానాలను ఎదుర్కొని సాధారణ మహిళ కూడా అందరిలాగే పర్వతారోహకురాలు అవ్వగలదనే సంకల్పదీక్షతో ముందుకు సాగి ఎల్‌బ్రస్ పర్వతాలను అధిరోహించిన మన తాడేపల్లికి చెందిన బండారు అన్నపూర్ణ ఈ నాటి నారీలోకానికి ఎంతో ఆదర్శవంతమైనదని అన్నారు. ఆమె ఈ పయనంలో తోడుగా వుంటూ ప్రోత్సహించడమే కాకుండా రూ.10 లక్షల దాకా ఖర్చుచేసిన భర్త మహేష్ రెడ్డి, తల్లి వెంకటేశ్వరమ్మల సహకారం ఎంతో మరువలేనిదని అన్నారు. జాతీయ క్రీడాకారిణి విజయశ్రీగుప్తా అన్నపూర్ణకు శాలువా కప్పి అభినందన జ్ఞాపికను అందజేశారు. ఎం.బి.వి.కె కార్యదర్శి పి.మురళీకృష్ణ మాట్లాడుతూ అన్నపూర్ణ సంకల్పానికి, పట్టుదలను ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి వారిని ప్రోత్సహిస్తే మన దేశ ప్రతిష్టను మరింత ముందుకు తీసుకు వెళతారని కొనియాడారు. ఎం.బి.వి.కె నుండి రూ. 25 వేలు ప్రోత్సాహక బహుమతిని ప్రకటించారు. వన్‌ఎర్త్ వన్ లైఫ్ లీలా కుమారి తమ సంస్థనుండి రూ.10 వేలు ప్రోత్సాహక బహుమతిని ప్రకటించారు. సేఫ్ అధ్యక్షురాలు జి. జ్యోత్స్న అభినందన జ్ఞాపికను అందించారు. మహిళలకు ఆదర్శంగా నిలిచిన అన్నపూర్ణను ఆమె కొనియాడారు. ఫోరంఫర్ ఆర్టిస్ట్స్ మహిళా విభాగం బాధ్యులు సంధ్యారాణి, లలితా సౌజన్య శాలువాకప్పి సన్మానించారు. ఎం.బి.వి.కె మహిళా విభాగం బాధ్యులు పి. విజయ అతిథులను వేదికమీదకు ఆహ్వానించారు.

అన్నపూర్ణకు మెమోంటో అందజేస్తున్న విజయ శ్రీ గుప్త, స్వరూపరాణి తదితరులు

ఎస్‌విఎన్ కాలనీ పార్కులో వాటర్‌ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎస్‌విఎన్ కాలనిలోని తారకరామ్ ఎస్‌విఎన్ కాలనీ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి ప్లాంట్, వేయింగ్ మెషిన్, రైన్ షల్టర్స్‌ను జనచైతన్య హౌసింగ్ ప్రైవేటు లిమిటెడ్ మాదల రత్నగిరిబాబు, వికాస్ విద్యా సంస్థల అధినేత శంకరరావు, డాక్టర్ శివాజీ, డాక్టర్ రాజ, 42వ డివిజన్ కార్పొరేటర్ వేముపల్లి శివరామ కృష్ణప్రసాద్ బుధవారం ప్రారంభించారు. వాటర్‌ప్లాంట్, వేయింగ్ మెషిన్, రైన్‌షల్డర్‌ను మాదల రత్నగిరిబాబు, మాదల చైతన్య, డాక్టర్ పాటిబండ్ల శివాజీ, డాక్టర్ మాదల పూజ, మాదల శ్రీరామ్ భాస్కర్ సౌజన్యంతో సుమారు రూ.3.20 లక్షల ఖర్చుతో నిర్మించారు. ఈ కార్యక్రమంలో తారకరామ్ ఎస్‌విఎన్ కాలనీ పార్క్, సెంటర్ పార్క్ అధ్యక్షులు పాండ సారధి, సెక్రెటరీ వేణు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదల రత్నగిరిబాబు మాట్లాడుతూ పార్కుకు అవసరం అయిన ఏ కార్యక్రమానికైనా సహకారం అందిస్తామన్నారు. ఉద్యానవనం అభివృద్ధికి, పార్కులో గ్రంధాలయం ఏర్పాటుకు ఆర్ధిక సహకారం అందిస్తామని చెప్పారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న రత్నగిరిబాబు